


TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 57 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 7 అక్టోబర్ 2026 | వెల : 4/-


# త్వరగా తేల్చండి

## సర్వేలో 45 ఎకరాల భూమి తేడా ఉన్నట్టు గుర్తింపు



- ఎర్రవల్లి భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష...
- కేసీఆర్ కుటుంబానికి నోటీసులు!
- ఎర్రవల్లిలో మిగతా 45 ఎకరాలు ఎక్కడ ఉందో తేల్చండి
- అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశం
- రికార్డులు సమర్పించాలని కేసీఆర్ కుటుంబానికి నోటీసులు
- అదే భూమిలో అమరవీరుల కాలనీ నిర్మాణానికి ఆదేశం
- రెండు గ్రామాల్లో సర్వే వివరాలను సీఎంకు తెలిపిన అధికారులు
- జూన్ 2 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు సూచన

హైదరాబాద్

ఎర్రవల్లి, వెంకటాపురం భూములపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2 గ్రామాల్లో సర్వే వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎర్రవల్లి సర్వే నెంబర్ 325లో రికార్డుల ప్రకారం 388 ఎకరాల భూమి ఉండగా క్షేత్రస్థాయిలో సర్వేలో మాత్రం 343 ఎకరాలు మాత్రమే ఉందని అధికారులు తెలిపారు. మిగతా 45 ఎకరాలు ఎక్కడుందో తేల్చాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాల భూముల సర్వే నివేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో రెవెన్యూ రికార్డుల ప్రకారం 388 ఎకరాలు ఉండగా, క్షేత్రస్థాయి సర్వేలో కేవలం 343 ఎకరాలు మాత్రమే ఉన్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. దీంతో గల్లంతైన 45 ఎకరాల భూమి ఎక్కడుందో వెంటనే గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ భూమిని గుర్తించేందుకు ఎర్రవల్లి, వెంకటాపురం గ్రామాలకు సర్వే నోటిఫికేషన్లు జారీ చేయాలని సీఎం ఆదేశాలు - మిగతా3లో



## ప్రభుత్వ అధినేతగా 25ఏళ్లు

- మోదీని ప్రశంసించిన కేబినెట్
- కీలక ప్రతిపాదనలకు ఆమోదం
- 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళు_న్నారని ప్రశంస
- మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేసిన కేబినెట్
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్ర
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు

# నేడే చివరి రోజు

- ఎస్ఐఆర్ - నేటితో ముగియనున్న అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు
- ఎస్ఆర్ఐలో అభ్యంతరాలు, క్లెయిమ్‌ల గడువు నేటితో ముగియనుంది
- రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఏడున్నర లక్షల దరఖాస్తులు రాగా అందులో హైదరాబాద్ కోర్ అర్బన్‌లోనే 4,64,685 ఉన్నాయి.



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో మరో దశ నేటితో ముగియనుంది. అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దరఖాస్తులకు నేడే చివరి రోజు. ఆగస్టు 17న ముసాయిదా జాబితా ప్రకటించిన ఎన్నికల కమిషన్ అదే రోజు నుంచి అభ్యంతరాలు, క్లెయిమ్‌లు స్వీకరిస్తోంది. ఎన్యుమరేషన్ ప్రక్రియ ముగిసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా 73.39 వేల ఓట్లు పోయాయి. వాటిపై ఇవాళ్టి వరకు రాష్ట్రవ్యాప్తంగా 7,56,180 అభ్యంతరాలు, క్లెయిమ్‌లు వచ్చినట్లు సీఈవో కార్యాలయం తెలిపింది. అందులో క్యూర్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల నుంచే 4,64,685 ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలో 2,65,788 అభ్యంతరాలు, క్లెయిమ్‌లు రాగా రంగారెడ్డి జిల్లాలో 1,06,608 మేడ్చల్ మల్కాజిగిరిలో 92,289 వచ్చాయి. - మిగతా3లో

# కరవు కోరల్లో మండలాలు



- తెలంగాణలో కరవు పరిస్థితులు..
- 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్షం
- తెలంగాణలో 320 మండలాల్లో తీవ్ర కరవు పరిస్థితులు
- ఎల్ నినో ప్రభావంతోనే ఈ పరిస్థితి అని ప్రాథమిక అంచనా
- సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులకు సీఎస్ ఆదేశం
- కరవుపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయనున్న ప్రభుత్వం
- కేంద్ర సాయం కోరేందుకు ఢిల్లీకి వెళ్లనున్న మంత్రుల బృందం

హైదరాబాద్

ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో కరవు తీవ్రత ఆందోళనకరంగా మారింది. ప్రాథమిక అంచనాల ప్రకారం, రాష్ట్రంలోని 18 జిల్లాల్లో గల 320 మండలాల్లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు మంగళవారం వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో మొత్తం 621 మండలాలు ఉండగా, అందులో సగానికి పైగా మండలాలు కరవు కోరల్లో చిక్కుకున్నట్లు స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో, రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులపై తక్షణమే సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజయ్ జజూ అధికారులను ఆదేశించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేడ్కర్ సచివాలయంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భ జల, వ్యవసాయం, పంచాయతీ రాజ్ వంటి వివిధ శాఖల నుంచి పూర్తి సమాచారాన్ని - మిగతా3లో

## విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

- ఈసీ కార్యాలయం ముట్టడికి ఇండీ కూటమి ఎంపీల పిలుపు
- పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా బంద్
- పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాల్సిందే: రాహుల్ గాంధీ
- సేవ్ డెమొక్రసీ పేరుతో ఢిల్లీలో విపక్ష ఎంపీల ర్యాలీ
- సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

రోడ్డుపై బైఠాయించిన ఎంపీలు- రాహుల్, ప్రియాంక అరెస్ట్





## భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

- భారత వైమానికదళం కొత్త అధిపతిగా అశుతోష్ దీక్షిత్
- వైమానికదళంలో 4 దశాబ్దాలుగా అశుతోష్ దీక్షిత్ సేవలు
- అక్టోబర్ 31 బాధ్యతలు స్వీకరణ

### వచ్చే నెల నుంచి మరింత పెరగనున్న

# కరెంట్ బిల్లు



- విద్యుత్ వినియోగదారులపై 'ట్రూ-అప్' ఛార్జీల భారం
- రెవెన్యూలోటును భర్తీ చేసేందుకు ట్రూ-అప్ పేరుతో మొత్తం రూ.7,635.22 కోట్లను వినియోగదారుల నుంచి వసూలు
- చేసుకునేందుకు డిస్కంలకు ఈఆర్‌సీ అనుమతినిచ్చింది
- ఈ మేరకు డిస్కంలు వినియోగదారుల నుంచి వసూలు చేయనున్నాయి.
- కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్లను కొంతకాలం పెండింగ్ పెట్టాలని ప్రభుత్వం ఈఆర్‌సీకి గత మార్చిలో విజ్ఞప్తి
- సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తాజాగా మళ్లీ ఈఆర్‌సీ ఆదేశాలు జారీ

హైదరాబాద్

తెలంగాణలో విద్యుత్ వినియోగదారుల నుంచి రూ.5,420.23 కోట్ల ట్రూ-అప్ ఛార్జీలను వసూలు చేసుకునేందుకు డిస్కంలకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్‌సీ) అనుమతినిచ్చింది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా ఖర్చు చేసిన సొమ్ముకు 2023-24కు సంబంధించి ఏర్పడే రెవెన్యూ లోటును కలిపి ట్రూ-అప్ పేరుతో మొత్తం రూ.7,635.22 కోట్లను వినియోగదారుల నుంచి వసూలుకు అనుమతించాలని కోరుతూ 2025 నవంబర్ 10న ఎస్పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్ డిస్కంలు తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలిలో పిటిషన్లు దాఖలు చేశాయి. పిటిషన్లపై బహిరంగ విచారణ - మిగతా3లో

## మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు



- వారు చేసింది దేశద్రోహమే: రాహుల్ గాంధీ
- మోదీ, షా, భగవత్, సీఈసీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు
- వీరు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మండిపాటు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించిన రాహుల్?

# విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

ఓటు చోరీ అంశం, సీఈసీ ఏకపక్ష నిర్ణయాలపై రగులుతున్న విపక్షాలు ఈసీ ముట్టడికి దిగాయి. సేవ్ డెమొక్రసీ పేరుతో పార్లమెంట్ నుంచి నిర్వచన్ సదన్ వరకు విపక్ష ఎంపీలు భారీ పాదయాత్ర చేపట్టారు. ూ×= పేరుతో ఏకంగా 13 కోట్ల ఓట్లను గల్లంతు చేశారని ఆరోపిస్తున్న విపక్షాలు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. ర్యాలీలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, జైరాం రమేశ్ సహా పలువురు విపక్ష నేతలు పాల్గొన్నారు. చేతుల్లో భారీ బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ దూసుకెళ్లారు. నీతి ఆయోగ్ ఆఫీస్ వద్ద పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే బైఠాయించారు. కేంద్ర ప్రభుత్వానికి, జ్ఞానేశ్ కుమార్?కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ తదితరులు బారికేడ్లు ఎక్కిమరీ ముందుకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత రాహుల్?, ప్రియాంక సహా పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. బస్సులో తరలించారు.

ూ×= పేరుతో దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించారని ఇది భారత రాజకీయ చరిత్రలోనే అతిపెద్ద మోసమని ఇండీ కూటమి నేతలు మండిపడుతున్నారు. స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమ కనుసన్నల్లో నడిచేలా వాడుకుంటోందని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ నిర్ణయాలు మిగతా ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండానే జరిగాయని కొన్ని నివేదికలను విపక్షాలు ఉటంకిస్తున్నాయి. ఫామ్–6 మార్పులను సుప్రీంకోర్టు ఆమోదించిందంటూ సెప్టెంబర్ 26న ఎన్నికల సంఘం తప్పుదోవ పట్టించిందని సీపీఐ ఎంపీ సంతోష్ కుమార్ ఆరోపించారు. సీఈసీ కాస్త చీటింగ్ ఎలక్షన్ కమిషనర్‌గా మారిపోయారని విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. తక్షణమే ఎస్‌ఐఆర్‌ను రద్దు చేసి, తొలగించిన ఓటర్లందరినీ తిరిగి జాబితాలో చేర్చాలని విపక్షాలు డిమాండ్ చేశారు.

విపక్ష ఎంపీల ర్యాలీ నేపథ్యంలో దిల్లీలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పార్లమెంట్ నుంచి నిర్వచన్ సదన్‌కు వెళ్లే మార్గాలన్నింటినీ పోలీసుల అధీనంలోకి తీసుకుని, బ్యారికేడ్లు పెట్టి ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఈసీ కార్యాలయం, మంత్రుల నివాసాల వద్ద పారామిలిటరీ, బీఎస్‌ఎఫ్, సీఐఎస్‌ఎఫ్ బలగాలను మోహరించారు. భద్రతా కారణాల దృష్ట్యా పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలను సైతం నిలిపివేశారు.

ఇక ఈ నెల 10వ తేదీ నుంచి 20 వరకూ దేశవ్యాప్తంగా శాంతియుత ర్యాలీలను కాంగ్రెస్ పార్టీ నిర్వహించనుంది. ఈ




నెల 25 నుంచి నవంబరు 25వ తేదీ వరకూ ఓటు బచావో దేశ్ బచావో సీఈవో హటావో పేరుతో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ర్యాలీలను పార్టీ నిర్వహించనుంది. గ్రామ స్థాయిలో రచ్చబండలను జరపనుంది. ఈ సమయంలో కార్యకర్తలు ఓట్లు కోల్పోయిన వారిని కలుస్తారు. ఓటర్ల జాబితాలో వారి పేర్లను చేర్పించేందుకు చర్యలు చేపడతారు. నవంబరు 1వ తేదీన దిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరగనుంది. సీఈసీ కార్యాలయం వద్ద మంగళవారం విపక్ష ఇండియా కూటమి నిర్వహించే నిరసనకు తాము హాజరు కాబోమని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించింది.

**'ఇక చాలు బ్రో'**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టిన ఆయన "జ్ఞానేశ్ కుమార్, ఇక చాలు బ్రో. రాజీనామా చేసే సమయం ఆసన్నమైంది" అని అన్నారు. దిల్లీలో సేవ్ డెమొక్రసీ పేరుతో విపక్ష ఎంపీలు ర్యాలీ చేస్తున్న సమయంలోనే రాహుల్ ఈ పోస్టు చేయడం గమనార్హం.

**హిట్లర్ తరహా పాలన వస్తుంది!**

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ సర్కార్?పై తీవ్ర విమర్శలు చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజల హక్కులను హరించివేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఈసీ పనిచేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. "చూడండి, మోదీ ప్రభుత్వం ప్రజల హక్కులన్నింటినీ హరించివేస్తోంది. అందుకే మేము ఆ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. స్వాతంత్రం తర్వాత మనం పొందిన సార్వత్రిక వయోజన ఓటు హక్కును ఈ ప్రభుత్వం ఈ రోజు అంతం చేయడానికి పనిచేస్తోంది. సీఈసీ కేవలం ప్రభుత్వం చేతిలోని ఓ కీలుబొమ్మ. మోదీ, అమిత్ షా ఏమి చెబితే జ్ఞానేశ్ కుమార్? అది చేస్తున్నారు. ఎన్నికల సంఘం పనితీరు ఇలా ఉండడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి హానికరం. దీని వల్ల ప్రజాస్వామ్యం నాశనం అవుతుంది. రాజ్యాంగం అంతమవుతుంది. హిట్లర్ తరహా పాలన వస్తుంది. దీనితో మొత్తం ప్రజానీకం బానిసత్వంలోకి నెట్టివేయబడుతుంది. స్వాతంత్రం పొందిన ప్రజలు మరోసారి బానిసత్వంలోకి బలవంతంగా నెట్టబడుతున్నారు" అని ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. అందుకే దీనికి వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు పోరాడుతున్నారని ఆయన చెప్పారు. తాము కచ్చితంగా తమ లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**ఓటు హక్కు హరిస్తున్నారు!**

కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఎస్?ఐఆర్? ప్రక్రియ ద్వారా పౌరుల ఓటు హక్కును హరిస్తోందని ఆరోపించారు. ఫారమ్ 6, 7ల్లో చేసిన మార్పులపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. "ఇది చాలా తీవ్రమైన సమస్య. 18 ఏళ్ల పైబడిన ప్రతి భారతీయ పౌరుడికి తమకు నచ్చే వ్యక్తి ఓటు వేసే హక్కు ప్రాథమిక హక్కు ఉంటుంది. కానీ ఎన్నిక సంఘం చేపట్టిన ఎస్?ఐఆర్? ప్రక్రియ మన పౌరులను వారి ప్రాథమిక హక్కుకు దూరం చేస్తోంది. అందుకే సుప్రీంకోర్టు కూడా ఈ సమస్యను పరిగణనలోకి తీసుకుందని, ఎస్?ఐఆర్? ప్రక్రియలో ఫారమ్ 6, 7ల్లో మార్పులను ఆందోళనకర అంశాలుగా గుర్తించింది" అని కార్తీ చిదంబరం పేర్కొన్నారు.

2017, 2019, 2022, 2024 ఎన్నికల్లో అక్రమాలు జరిగాయ్! సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా సీఈసీపై తీవ్ర ఆరోపణలు చేశారు. 2017, 2019, 2022, 2024 ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ అక్రమాలకు పాల్పడిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. "గతంలో కూడా జ్ఞానేశ్ కుమార్?పై ఆరోపణలు వచ్చాయి. 2017. 2019, 2022, 2024ల్లో ఎన్నికల సంఘం అక్రమాలకు పాల్పడింది. ఇక బంగాల్?లో అయితే వారు పూర్తిగా బహిరంగంగానే అక్రమాలకు పాల్పడ్డారు. ఇది ఎవరికీ కనిపించదు? ఇక యూపీ ఉపఎన్నికల్లో ఓట్ల చోరీ ఎలా జరిగిందో స్పష్టంగా కనిపించింది. చండీగఢ్? ట్రిక్?ను ఎవరైనా మరిచిపోగలరా?" అని ఆయన అన్నారు. అందువల్ల సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**మోదీ, షా, జ్ఞానేశ్ రాజీనామా లిచేయాల్సిందే!**

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి నేతలు, మద్దతుదారులు దిల్లీ వీధుల్లో మంగళవారం ర్యాలీ చేశారు. ఆ తర్వాత కూటమికి చెందిన ఎంపీలు నీతి ఆయోగ్ కార్యాలయం సమీపంలో నిరసన చేపట్టారు. ఈ నిరసన ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్?సీపీ –ఎస్పీ ఎంపీ సుప్రియా సూలేతోపాటు పలువురు ఇండీ కూటమి నేతలు పాల్గొన్నారు.

# మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు

ప్రధాని మోదీ, అమిత్ షా, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నలుగురూ కలిసి దేశానికి వ్యతిరేకంగా 'ఓటు చోరీ' కుట్రకు పాల్పడ్డారని, ఇది ముమ్మాటికీ 'దేశద్రోహం' అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వీరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం తథ్యమని హెచ్చరించారు. ఎస్‌ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా మంగళవారం ఇండీ కూటమి ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కదం తొక్కారు. పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దాదాపు 300 మంది ర్యాలీగా వెళ్లారు. అయితే ఆకాశ్ వాణి భవన్, నీతి ఆయోగ్ కార్యాలయాల సమీపంలో భద్రతా సిబ్బంది రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర ఎంపీలను అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఆకాశ్ వాణి భవన్ కాంప్లెక్స్ లోపల బైఠాయించిన విపక్ష నేతలు అక్కడి నుంచే తమ నిరసన తెలిపారు. నరేంద్ర మోదీ, అమిత్ షా, మోహన్ భాగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారు. ఈ విషయం దేశంమొత్తానికి తెలుసు. కానీ మేం రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రయత్నిస్తున్నాం. కొద్దిసేపటి క్రితం దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఇతర కమిషనర్లను కలవడానికి నిర్వచన్ సదన్(ఎన్నికల ప్రధాన కార్యాలయం) వైపు వెళ్లాం. అయితే, ఈసీ కార్యాలయానికి




కేవలం 50 గజాల దూరంలో పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు. నాకు అర్థం కాని విషయం ఏంటంటే, కోట్లాది మంది ప్రజలు ఓట్లేసి గెలిపించిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటి ఎన్నికల కమిషనర్లు మమ్మల్ని ఎందుకు కలవడం లేదు పోలీసులు మమ్మల్ని ఎందుకు అడ్డుకుంటు న్నారు? ప్రజల గొంతుకగా వచ్చిన ఎంపీలను కలవడానికే సీఈసీ నిరాకరిస్తే దేశంలో ప్రజాస్వామ్య పరిస్థితి ఏంటి"

**సీఈసీ రాజీనామా చేయాల్సిందే!**

భారీ భద్రత నడుమ ప్రతిపక్ష ఎంపీలను ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారని సీపీఐ ఎంపీ పి సందోశ్ కుమార్ పేర్కొన్నారు. సీఆర్‌పీఎఫ్, ఆర్ఏఎఫ్, ఇతర బలగాలతో భద్రతా సిబ్బందిని భారీగా మోహరించి సీఈసీ ప్రధాన కార్యాలయం వైపు వెళ్లకుండా నిలువరించారని చెప్పారు. మరోవైపు, విపక్షాల పాదయాత్రను అడ్డుకున్న తర్వాత, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓ బ్రియన్‌తో సహా పలువురు ప్రతిపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే అరెస్టులు తమ సమస్యకు పరిష్కారం కాదని, సీఈసీ రాజీనామా చేయాల్సిందేనని విపక్ష నేతలు స్పష్టం చేశారు. అంతవరకు తమ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. కాగా, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్‌ఐఆర్) ప్రక్రియ సమయంలో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు, సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి 14 సార్లు అభ్యంతరాలు లేవనెత్తారని వార్త కథనాలు వెలువడడంతో రాజకీయంగా తీవ్ర దుమారం తలెత్తింది. దీంతో ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై విరుచుకుపడ్డాయి. అలాగే, ఎస్‌ఐఆర్ ప్రక్రియలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫారం– 6లో చేసిన మార్పుపై కూడా ప్రతిపక్ష నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు. మరోవైపు, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) కూడా ఈ అంశంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఈసీ రాజీనామా చేసి, క్రిమినల్ చర్యలను ఎదుర్కోవాలని పేర్కొంది.

**పోలీసుల అదుపులో రాహుల్**

దిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద కొనసాగుతున్న విపక్షాల నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనతో పాటు కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా, అమరీందర్‌సింగ్‌తో పాటు ఇండీ కూటమి నేతలు, కార్యకర్తలను కూడా అదుపులోకి తీసుకున్నారు.

# వాయు కాలుష్యంతో వరదలను ముందే అంచనా వేయొచ్చా?

నగరాల్లో భారీ వర్షాలు కురిసినప్పుడు వరదలు ఏ ప్రాంతాలను ముంచెత్తుతాయో ముందుగానే అంచనా వేయడం అధికారులకు పెద్ద సవాల్‌గా మారుతోంది. ముఖ్యంగా వేగంగా విస్తరిస్తున్న మహానగరాల్లో వర్షం ఎంత పడుతుంది ఎక్కడ ఎక్కువగా కురుస్తుంది ఆ నీరు ఎటువైపు ప్రవహిస్తుంది రిజర్వాయర్లకు ఎంత నీరు చేరుతుంది వంటి అంశాలపై కచ్చితమైన అంచనాలు అవసరం. ఈ దిశగా ఐఐటీ మద్రాస్ నేతృత్వంలోని అంతర్జాతీయ పరిశోధన కొత్త అవకాశాన్ని సూచిస్తోంది. వాతావరణంలో ఉండే కాలుష్య కణాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా భారీ వర్షాలు, తద్వారా పట్టణ వరదల అంచనాలను మరింత మెరుగుపరచవచ్చని అధ్యయనం వెల్లడించింది. వాతావరణంలో తేలియాడే అత్యంత సూక్ష్మ కణాలను ఏరోసోల్స్‌గా పిలుస్తారు. ఇవి మేఘాల ఏర్పాటు, వర్షపాత ప్రక్రియపై ప్రభావం చూపగలవు. ముఖ్యంగా మేఘాల్లో నీటి బిందువులు ఏర్పడటానికి దోహదపడే కణాలను క్లౌడ్ కండెన్సేషన్ న్యూక్లియై (సీఎన్‌ఎన్) అంటారు. ఇప్పటివరకు పట్టణ వరదల అంచనాల్లో ప్రధానంగా వర్షపాతం నుంచి నీటి ప్రవాహాన్ని లెక్కించే విధానాలపైనే దృష్టి ఉండేది. అయితే వర్షం పడటానికి ముందూ, వర్షం కురిసే సమయంలోనూ వాతావరణంలో జరిగే మార్పులు వర్షం పడే ప్రాంతం, తీవ్రత, వ్యవధిపై ప్రభావం చూపుతాయని పరిశోధకులు చెబుతున్నారు. ఈ అంశాలను వాతావరణ నమూనాల్లో చేర్చడం ద్వారా భారీ వర్షాల అంచనాలను మరింత కచ్చితంగా రూపొందించవచ్చని తెలిపారు.

**2015 చెన్నై వరదలే ప్రాతిపదిక**

ఈ పరిశోధన కోసం 2015 డిసెంబరులో చెన్నైని అతలాకుతలం చేసిన భారీ వర్షాలు, వరదలను కేస్ స్టడీగా తీసుకున్నారు. అప్పటి విపరీత వర్షపాతం కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు నీట మునిగాయి. రిజర్వాయర్లకు భారీగా నీరు చేరడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. చెన్నైలోని అడయార్ బేసిన్‌ను ప్రధానంగా తీసుకున్న పరిశోధకులు.. వాతావరణంలోని ఏరోసోల్స్, సీఎన్‌ఎన్ స్థాయిల్లో మార్పులు వర్షపాతంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో పరిశీలించారు. అనంతరం ఆ వర్షపు నీరు ఎలా ప్రవహిస్తుంది, రిజర్వాయర్లకు ఎంత నీరు చేరుతుంది, ఏ ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశముంది వంటి అంశాలను మోడలింగ్ ద్వారా విశ్లేషించారు.

అధ్యయనంలో వాతావరణ ప్రక్రియలను అంచనా వేయడానికి వెదర్ రీసెర్చ్ అండ్ ఫోర్‌కాస్టింగ్ (డబ్ల్యూఆర్‌ఎఫ్) మోడల్‌ను ఉపయోగించారు. వివిధ ఏరోసోల్ పరిస్థితుల్లో 2015 చెన్నై వర్షాలను అనుకరించారు. డబ్ల్యూఆర్‌ఎఫ్ ద్వారా లభించిన వర్షపాత సమాచారాన్ని అనంతరం హైడ్రాలజికల్ మోడల్ హెచ్?ఈసీ– హెచ్?ఎంఎస్?తో అనుసంధానించారు. దీని ద్వారా వర్షం నుంచి ఏర్పడే నీటి ప్రవాహాన్ని అంచనా వేశారు. ఆ తర్వాత హెచ్?ఈసీ–ఆర్?ఏఎస్ మోడల్‌ను ఉపయోగించి నీరు ఏ ప్రాంతాల్లో ఎంత మేరకు విస్తరిస్తుందో, వరద ముంపు పరిస్థితి ఎలా ఉంటుందో విశ్లేషించారు. అంటే వాతావరణంలో మొదలయ్యే ప్రక్రియ నుంచి వర్షపాతం, నీటి ప్రవాహం, చివరకు పట్టణ వరదల వరకు మొత్తం ప్రక్రియను ఒకదానితో ఒకటి అనుసంధానించి అధ్యయనం చేశారు.

**వర్షపాత అంచనాల్లో 22 శాతం మెరుగుదల**

అధ్యయనంలో కీలక ఫలితాలు వెలుగులోకి వచ్చాయి. వాతావరణంలోని ఏరోసోల్స్‌ను ప్రత్యేకంగా మోడల్‌లో చేర్చినప్పుడు అడయార్ బేసిన్‌లో అనుకరించిన వర్షపాతంలో దాదాపు 22 శాతం మెరుగుదల కనిపించింది. ఇదే మెరుగుదల తదుపరి దశల్లోనూ కొనసాగింది. వర్షపాత అంచనాలను హైడ్రాలజికల్, హైడ్రాలిక్ మోడళ్లతో అనుసంధానించినప్పుడు వరద ముంపు అనుకరణ కచ్చితత్వం దాదాపు 50 శాతం మెరుగుపడినట్లు పరిశోధకులు గుర్తించారు. దీంతో కేవలం వాతావరణాన్ని అధ్యయనం చేయడం మాత్రమే కాకుండా, వాతావరణ కాలుష్య కణాలు, వర్షపాతం, నీటి ప్రవాహం, వరదల మధ్య ఉన్న సంబంధాన్ని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా పట్టణ వరద అంచనాల్లో గణనీయమైన ప్రయోజనం పొందవచ్చని పరిశోధన సూచిస్తోంది.

## భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

భారత వాయుసేనకు తదుపరి అధిపతిగా ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ నియమితులయ్యారు. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా సేవలందిస్తున్న ఆయన, వాయుసేన 29వ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. అక్టోబర్ 31 ప్రస్తుత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజున నూతన ఎయిర్? చీఫ్‌గా ఆశుతోష్ దీక్షిత్ బాధ్యతలు చేపట్టనున్నారు.

**దాదాపు 40 ఏళ్ల సేవ**

ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ వాయుసేనలో దాదాపు నాలుగు దశాబ్దాల అనుభవం కలిగిన సీనియర్ ఫైటర్ పైలట్. 1966 డిసెంబర్ 9న జన్మించిన దీక్షిత్ 1986 డిసెంబర్ 6న భారత వాయుసేన ఫైటర్ స్ట్రీమ్‌లో చేరారు. అప్పటి నుంచి వివిధ కీలక హోదాల్లో సేవలందించిన ఆయనకు ఆపరేషనల్, శిక్షణ, విధాన రూపకల్పన, విమాన పరీక్షలు, వ్యూహాత్మక ప్రణాళిక వంటి విభాగాల్లో విస్తృత అనుభవం ఉంది. ఆయన ప్రయాణంలో ఫైటర్ పైలట్‌గా మాత్రమే కాకుండా ప్రయోగాత్మక టెస్ట్ పైలట్, ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఎయిర్? మార్షల్ దీక్షిత్?కు 3,500 గంటలకు పైగా విమాన ప్రయాణ చేశారు. అలాగే భారత వాయుసేనలోని పలు కీలక యుద్ధ, శిక్షణ విమానాలను నడిపిన అనుభవం కూడా ఉంది. మిరాజ్–2000, వివిధ మిగ్ సిరీస్ విమానాలు, కిరణ్, జాగ్వార్, ఐఎల్–78, హాక్‌తో పాటు స్వదేశీ తేజస్‌లోనూ ఆయన ప్రయాణించారు. ప్రయోగాత్మక టెస్ట్ పైలట్‌గా పనిచేసిన అనుభవం, భవిష్యత్ విమాన సాంకేతికత, యుద్ధ సామర్థ్యాలపై ఆయనకు ప్రత్యేక అవగాహనను కల్పించింది.

**కీలక ఆపరేషన్లలో అనుభవం**

అశుతోష్ దీక్షిత్ కెరీర్‌లో పలు ముఖ్యమైన సైనిక ఆపరేషన్లలో కూడా పాల్గొన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో చేపట్టిన ఆపరేషన్ సఫేద్ సాగర్, దేశంలోని అంతర్గత భద్రతకు సంబంధించిన ఆపరేషన్ రక్షక్, ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో కూడా కీలక పాత్ర పోషించారు. ఫైటర్ స్క్వాడ్రన్‌కు నాయకత్వం వహించడంతో పాటు పశ్చిమ రంగంలోని కీలక ఫైటర్ ఎయిర్‌బేస్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. దక్షిణ ప్రాంతంలోని ఫైటర్ ట్రైనింగ్ బేస్‌కు కూడా నాయకత్వం వహించారు.

**పలు కీలక హోదాల్లో సేవలు**

వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు చేపట్టకముందు ఆశుతోష్ దీక్షిత్ సెంట్రల్ ఎయిర్ కమాండ్‌కు అధిపతిగా పనిచేశారు. అనంతరం చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ చైర్మన్‌కు చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా సేవలందించారు. అంతకుముందు డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఈ హోదా ప్రధానంగా వాయుసేన భవిష్యత్ ప్రణాళికలు, విధాన నిర్ణయాలు, ఆపరేషనల్ సామర్థ్యాల అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను పర్యవేక్షిస్తుంది. ఎయిర్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ రిక్వైర్‌మెంట్స్, అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ (ప్రాజెక్ట్స్), అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ (ప్లాన్స్) వంటి బాధ్యతలు కూడా నిర్వహించారు.

**పలు పురస్కారాలు**

ఆశుతోష్ దీక్షిత్ నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. బంగ్లాదేశ్‌లో స్టాఫ్ కోర్సును పూర్తి చేసిన ఆయన, దిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజీ నుంచి కూడా పట్టా పొందారు. దీర్ఘకాలిక సేవలకు గుర్తింపుగా ఆయనకు పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. 2006లో వాయుసేన, 2011లో విశిష్ట సేవా, 2023లో అతివిశిష్ట సేవా మెడల్స్ అందుకున్నారు. తాజాగా 2026లో పరమ విశిష్ట సేవా పతకం కూడా ఆయనకు లభించింది.

## ప్రభుత్వ అధినేతగా 25ఏళ్లు



25 ఏళ్ల సుదీర్ఘ కాలంపాటు ప్రభుత్వ అధినేతగా పనిచేసిన ప్రధాని మోదీ నాయకత్వాన్ని కేంద్ర కేబినెట్ మంగళవారం ప్రశంసించింది. తొలుత గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత భారత ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడింది. 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళ్తున్నారని పేర్కొంది. విశేష జనాదరణ పొందుతూ మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేస్తూ, ఈ మేరకు కేంద్ర కేబినెట్ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. గుజరాత్‌లో వరుసగా మూడుసార్లు సేవలందించిన మోదీ విజయవంతమైన కార్యక్రమాలు చేపట్టారని, అక్కడ అమలు చేసిన పథకాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ దార్శనికతతో ముందుకెళ్తున్నారని క్యాబినెట్ వెల్లడించింది. ఇదిలా ఉండగా, ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్స్ అథారిటీ–ఐఖూూ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్రవేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రవాణా రంగంలో పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఐఖూూ తోడ్పడనుందని కేంద్ర ఐటీ, సమాచారశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వివిధ మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయ లోపాలను అరికట్టి మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచేలా ఈ సంస్థ పనిచేస్తుందని వెల్లడించారు. 500 కోట్లు పైబడి చేపట్టే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల సాంకేతిక అర్హతలను ఐఖూూ మదింపు చేస్తుందని వివరించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటుకు ఆమోదం లభించిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ గ్రోత్ ఫండ్ ద్వారా మీవీజులకు దీర్ఘకాలంలో అవసరమైన పెట్టుబడులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తద్వారా వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవడానికి, నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి వీలవుతుందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

## సాయంత్రం 4 వరకు ఏ పార్టీ మాతో భేటీకి సమయం కోరలేదు




కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిల్లీలో చేపట్టిన ధర్నాపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. సాయంత్రం 4 గంటల వరకు ఏ రాజకీయ పార్టీ కూడా భేటీకి సమయం కోరలేదని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అధికారిక ప్రతినిధి ద్వారా ముందుగా అపాయింట్‌మెంట్ కోరాలని పేర్కొంది. ఇరు పక్షాల పరస్పర అంగీకారంతో భేటీ సమయం ఖరారు చేయడం గతేడాది నిర్దేశించిన విధానమని తెలిపింది. 240 మంది ఎంపీలతో పార్లమెంట్ అనెక్స్‌లో భేటీ నిర్వహించాలని కాంగ్రెస్ నుంచి ప్రతిపాదన వచ్చిందన్న ఈసీ ఆ ప్రతిపాదన అసాధరణమైనదని స్పష్టం చేసింది. ఎంపీల వినతిపత్రం స్వీకరించేందుకు సీనియర్ అధికారిని పంపుతామని తేల్చిచెప్పింది. తమ ప్రతిపాదనను ఎంపీలు తిరస్కరించారని వివరించింది. రాజకీయ పార్టీలు ఎప్పుడైనా తమను కలిసేందుకు కోరవచ్చన్న ఎన్నికల సంఘం సౌకర్యాన్ని బట్టి భేటీ తేదీ, సమయాన్ని నిర్ణయిస్తామని వెల్లడించింది.

# గవర్నర్ కోటలో సోషల్ ఇంజనీరింగ్

**హైదరాబాద్ :** తెలంగాణ శాసనమండలిలో నవంబర్‌లో మూడు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు ఖాళీ అవుతున్నాయి. మూడు ఎమ్మెల్సీ స్థానాల కోసం పార్టీలో ఊహించని స్థాయిలో పోటీ నెలకొంది. ఇటీవలే ప్రకటించిన పట్టభద్రుల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలు రెండింటినీ రెడ్డి సామాజికవర్గానికే కేటాయించడంపై సోషల్ మీడియా వేదికగా, పార్టీ శ్రేణుల్లో విమర్శలు వ్యక్తమయ్యాయి. అందుకే సామాజిక సమీకరణాలను దారిలోకి తెచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలోని స్థానాలను పూర్తిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు కేటాయించే వ్యూహంతో ముందుకు వెళ్తోంది. ఈ నామినేషన్లలో తెలంగాణ ఉద్యమకారులకు, త్యాగాలు చేసిన కుటుంబాలకు ప్రాధ్యానమివ్వాలనే నిర్ణయం బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా తెలంగాణ తొలితరం ఉద్యమ నేత, ఆత్మగౌరవ ప్రతీక అయిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి గవర్నర్ కోటాలో ఓ ఎమ్మెల్సీ స్థానాన్ని కేటాయించే ఆలోచనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. పద్మశాలి సామాజికవర్గానికి చెందిన బాపూజీ కుటుంబానికి, వారి కుమార్తెకు ఈ అవకాశం కల్పించడం ద్వారా అటు ఉద్యమకారులను గౌరవించినట్లవుతుందని, ఇటు కీలకమైన బీసీ ఓటు బ్యాంకుకు స్పష్టమైన సంకేతం ఇచ్చినట్లవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మూడు స్థానాల భర్తీతో పార్టీలోని అసంతృప్తిని చల్లార్చడమే కాకుండా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పక్కా సామాజిక ప్రాతిపదికను సిద్ధం చేసుకోవాలని అధిష్టానం యోచిస్తోంది. పద్మశాలి, గౌడ, ముదిరాజ్ లేదా ఎస్సీ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే సీనియర్ నేతలు, కేడర్‌లో పట్టున్న ఉద్యమకారుల పేర్లను నివేదికల రూపంలో సేకరిస్తున్నారు. గ్రాడ్యుయేట్ స్థానాల్లో ఓపెన్ కేటగిరీకి ప్రాధాన్యత లభించడంతో, ఈ నోటిఫికేషన్‌లో



అణగారిన వర్గాలకే పెద్దపీట వేయకపోతే సామాజిక న్యాయం నినాదానికి విఘాతం కలుగుతుందనే అభిప్రాయం పార్టీ అగ్రనేతల్లోనూ నెలకొంది. గవర్నర్ కోటా నామినేషన్ల చట్టబద్ధత, నియామకాల ప్రక్రియపై గతంలో కోర్టు కేసులు నడవడం, సుప్రీంకోర్టు పరిణామాలు కూడా ఈ నామినేషన్లపై ప్రభావం చూపే అవకాశం ఉందని తెలుస్తోంది. న్యాయపరమైన అంశాలను అధిగమించి, రాజ్యాంగ నిబంధనలకు కట్టుబడి కళలు, సామాజిక సేవ, సాహిత్యం లేదా ప్రజా సేవలో అనుభవం ఉన్న బీసీ, ఎస్సీ నేపథ్యమున్న నాయకుల పేర్లను గవర్నర్ ఆమోదానికి సిఫార్సు చేయాలని మంత్రివర్గం సన్నాహాలు చేస్తోంది. నవంబర్ ఎమ్మెల్సీ రగడ కాంగ్రెస్ పార్టీకి అటు ఉద్యమకారులను ఆదుకోవడానికి, ఇటు సామాజిక న్యాయాన్ని నిలబెట్టుకోవడానికి ఒక రాజకీయ అవకాశంగా మారింది. కొండా లక్ష్మణ్ బాపూజీ కుటుంబానికి దక్కే అవకాశంతో పాటు మిగిలిన రెండు స్థానాల్లో ఎవరికి చోటు లభిస్తుందనేది తెలంగాణ పొలిటికల్ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది. బీసీ, ఎస్సీల మేళవింపుతో కూడిన ఈ వ్యూహం ఫలిస్తే, రేవంత్ రెడ్డి మార్క్ సోషల్ ఇంజనీరింగ్‌కు క్షేత్రస్థాయిలో మంచి మైలేజ్ లభించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ప్రతిపక్షం స్థాయికి కాక్రోచ్‌లు

**న్యూఢిల్లీ :** భారత జాతీయ రాజకీయాల్లో ప్రధాన ప్రతిపక్షాలు ఇతరులకు తోక పార్టీలుగా మారిన తీరు దేశ ప్రజాస్వామిక చరిత్రలోనే మునుపెన్నడూ చూడని విచిత్ర స్థితిని ఆవిష్కరిస్తోంది. వందేళ్లకు పైగా చరిత్ర, దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన నేపథ్యం ఉన్న కాంగ్రెస్ పార్టీ మొదలుకుని.. ప్రాంతీయ అస్తిత్వాలతో పుట్టుకొచ్చిన విపక్షాల వరకు అన్నీ నేడు స్వయంప్రకటిత కాక్రోచ్ జనతా పార్టీకి తోకలుగా మారిపోయాయి. ప్రజాసమస్యలపై స్వతంత్రంగా ప్రజలను కూడగట్టి ఉద్యమాలు నిర్మించే సత్తా నశించిపోవడంతో, సోషల్ మీడియా ఆధారిత కాక్రోచ్ బ్యాండ్‌వాగన్‌ను ఎక్కి తమ ఉనికిని కాపాడుకునేందుకు విపక్షాలన్నీ తహతహలాడుతున్నాయి. తాము అజెండా నిర్దేశించాల్సింది పోయి, ఒక అపరిపక్వ డిజిటల్ గ్రూప్ వెనుక దాక్కుని యాత్రలు, ధర్నాలు నిర్వహించడం ప్రధాన విపక్షాల రాజకీయ శూన్యతను స్పష్టంగా బయటపెడుతోంది. ఇటీవల ముంబైలోని శివాజీ పార్క్, దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వేదికలుగా కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో జరిగిన నిరసనలను గమనిస్తే ఈ రహస్యం సులువుగానే అర్థమవుతుంది. ఎన్నికల సంఘంపై నిందలు వేయడమే ఏకైక పనిగా పెట్టుకున్న ఇండియా కూటమి పార్టీలు, నేరుగా తమ పార్టీ జెండాలతో బయటకు వస్తే ప్రజల్లో మైలేజ్ రాదని గ్రహించాయి. అందుకే సీజేపీ అనే బోర్డును ముందుంచి, తెరవెనుక నుంచి కాంగ్రెస్, ఆప్, లెఫ్ట్ తదితర విపక్షాలు ఈ ఉద్యమాలకు తెరతీశాయి. పేరుకు యువత, జెన్-జీ ఆందోళనలని సోషల్ మీడియాలో డబ్బా కొట్టుకుంటున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో బారికేడ్లను నెట్టి, పోలీసులతో ఘర్షణ పడుతూ అరెస్టులవుతున్న వారిలో అత్యధికులు ఆయా రాజకీయ పార్టీల అనుబంధ విద్యార్థి, యువజన విభాగాల కార్యకర్తలేనన్నది బహిరంగ




రహస్యం. వాస్తవానికి నేటి సరికొత్త తరం యువతకు తమ కెరీర్, నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలు, స్టార్టప్‌లే ప్రధానం తప్ప.. ఇలాంటి రాజకీయ ముసుగుల కోసం నెలల తరబడి రోడ్లెక్కి నిరసనలు చేసే తీరిక, ఆసక్తి ఎంతమాత్రం లేవు. కేవలం కొందరు డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్లు, సోషల్ మీడియా రీల్స్ సరదాతో వైరల్ అవుతున్న హైటెక్ ఆందోళనకారులను అడ్డం పెట్టుకుని, పార్టీల క్యాడర్‌ను తరలించి ఒక కృత్రిమ ప్రజా తిరుగుబాటును సృష్టించేందుకు విపక్షాలు పడరాని పాట్లు పడుతున్నాయి. ప్రస్తుతం దేశ రాజకీయ ముఖచిత్రంలో అసలైన ప్రధాన ప్రతిపక్షంగా కాక్రోచ్ లే వ్యవహరిస్తుండగా, పార్లమెంట్‌లో కూర్చున్న కాంగ్రెస్ వంటి వ్యవస్థాగత పార్టీలన్నీ నామమాత్రపు డమ్మీ లుగా మిగిలిపోయాయి. కేంద్ర ప్రభుత్వాన్ని విధానపరంగా నిలదీయడంలో, పాలనాపరమైన వైఫల్యాలపై ప్రజల్లో బలమైన చర్చను లేవనెత్తడంలో అధికారిక విపక్షాలు ఘోరంగా చేతులెత్తేశాయి. తమ స్వయంకృతాపరాధాలతో ప్రజల విశ్వసనీయతను కోల్పోయి, ఇప్పుడు ఒక నాన్-పొలిటికల్, నాన్-సీరియస్ గ్రూప్ విసిరే ఎంగిలి రొట్టెల కోసం, వారు కల్పించే వేదికల మైలేజ్ కోసం వెంపర్లాడే దుస్థితికి దేశంలోని ప్రతిపక్షాలన్నీ దిగజారాయి. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సైతం తన ప్రధాన ప్రతిపక్ష పాత్రను అధికారికంగానే కాక్రోచ్ జనతా పార్టీకి రాసిచ్చేస్తే మంచిదేమో అన్న సెటైర్లు రాజకీయ విశ్లేషకుల నుంచి వినిపిస్తున్నాయి. ప్రజాక్షేత్రంలో ప్రజల నాడిని పట్టుకుని పోరాడే దమ్ము లేక, ప్రతీదానికీ ఈవీఎంలు, ఎన్నికల సంఘం అంటూ సాకులు వెతుక్కుంటూ కాలం గడిపే పార్టీలకు రాజకీయం చేయడం చేతకానట్లే.

# హిజ్రాల దందాలో పురుషులు

**హైదరాబాద్:** హైదరాబాద్: నగరంలో బహిరంగ ప్రదేశాల్లో డబ్బులు డిమాండ్ చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. తాజాగా జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఓ ఃఓచి కారును అడ్డుకుని డబ్బులు డిమాండ్ చేసిన ఘటనలో నలుగురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసుల దృష్టికి వెళ్లింది. పోలీసుల వివరాల ప్రకారం.. నిందితులు మహిళల మాదిరిగా చీరలు ధరించి, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల వేషధారణలో రోడ్డుపైకి వచ్చారు. అనంతరం జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఓ ఃఓచి కారును అడ్డుకుని అందులో ఉన్న వ్యక్తి నుంచి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. నలుగురు కలిసి కారును అడ్డుకోవడంతో వాహనదారుడు ఇబ్బందికి గురైనట్లు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారాన్ని కొందరు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది వైరల్‌గా మారింది. ఈ వీడియోపై స్పందించిన పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. అనంతరం కారును అడ్డుకున్న నలుగురిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రాథమిక విచారణలో వారు పురుషులేనని, డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతో మహిళల మాదిరిగా దుస్తులు ధరించినట్లు పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్, మార్కెట్లు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాల్లో డబ్బులు అడుగుతున్న కొందరి వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే ఫిర్యాదులు గతంలోనూ వచ్చాయి. కొన్నిసార్లు డబ్బులు ఇవ్వకపోతే ఒత్తిడి చేయడం,



వాహనాలను అడ్డుకోవడం వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు ఫిర్యాదు చేస్తున్నారు. ఇటీవల ఓ గృహప్రవేశ కార్యక్రమానికి వెళ్లిన కొందరు వ్యక్తులు భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసిన ఘటన కూడా చర్చనీయాంశంగా మారింది. ఒక మహిళను ఇబ్బంది పెట్టి రూ.50 వేల వరకు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఇలాంటి ఘటనలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలనే డిమాండ్లు పెరిగాయి. అయితే ఈ ఘటనలను మొత్తం ట్రాన్స్‌జెండర్ సమాజానికి ఆపాదించకూడదని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు. చట్టవిరుద్ధంగా డబ్బులు వసూలు చేసే వ్యక్తులపై వారి లింగ గుర్తింపుతో సంబంధం లేకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఘటనలో నలుగురి అరెస్టుతో మరోసారి నగరంలో బహిరంగ ప్రదేశాల్లో డబ్బుల వసూళ్ల అంశం చర్చకు వచ్చింది. ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా వాహనాలను అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలను సహించబోమని పోలీసులు స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. వైరల్ వీడియో ఆధారంగా ప్రారంభమైన ఈ కేసులో తదుపరి దర్యాప్తులో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## త్వరగా తేల్చండి

-మొదటిపేజీ తరువాయి

జారీ చేశారు. అంతేకాకుండా, సంబంధిత రెవెన్యూ రికార్డులను సమర్పించాలంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబానికి నోటీసులు ఇవ్వాలని స్పష్టం చేశారు.

సర్వే నంబర్ 325లోని భూమిని అమరవీరుల కుటుంబాల కోసం కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్కడ 'అమరవీరుల కాలనీ' నిర్మించి, వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని సూచించారు. ఈ నిర్మాణ బాధ్యతలను హౌసింగ్ బోర్డుకు అప్పగిస్తూ, జూన్ 2వ తేదీ నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు.

మాజీ సీఎం కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిసరాల్లోని ప్రభుత్వ, అసైన్డ్ భూములపై సమగ్ర విచారణ జరపాలని గతంలో అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించిన విషయం తెలిసిందే. ఆ ఆదేశాల మేరకే రెవెన్యూ అధికారులు ఇటీవలి వారాల్లో ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

## నేడే చివరి రోజు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో అత్యధిక దరఖాస్తులు హైదరాబాద్ జిల్లాలోనే ఉండగా ములుగు జిల్లాలో కేవలం 785 వచ్చాయి. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువగా ఫామ్-6లే వచ్చాయి. కొత్తగా ఓటు కోసం 4,40,942 మంది దరఖాస్తు చేసుకున్నారు. చిరునామా లేదా ఇతర వివరాల మార్పు కోసం అందిన ఫామ్-8లు 2 లక్షల 81,443 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఫామ్-6,8లోనూ సగానికిపైగా హైదరాబాద్ క్యూర్‌లోనే ఉన్నాయి. కొన్ని రోజులుగా వివాదంగా మారిన ఫామ్-7లు రాష్ట్రవ్యాప్తంగా 27,555 మాత్రమే వచ్చినట్లు సీఈవో కార్యాలయం తెలిపింది.

హైదరాబాద్‌లోని గోషామహల్, ముషీరాబాద్ వంటి నియోజకవర్గాల్లో బీఎల్‌ఏలు బల్క్‌గా ఫామ్-7 దరఖాస్తులు సమర్పిస్తున్నట్లు రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. అయితే ఇప్పటి వరకు హైదరాబాద్ జిల్లాలో కేవలం 5,077 మాత్రమే ఫామ్-7లు వచ్చినట్లు సీఈవో కార్యాలయం పేర్కొంది. వాటిలో 4,802 అప్లికేషన్లు ఇంకా విచారణ దశలోనే ఉన్నాయని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఫామ్-7తో పాటు అన్ని అభ్యంతరాలు, క్లెయిమ్‌లు 7,56,180 రాగా పరిష్కరించనవి కేవలం 41,776 మాత్రమే. మిగతా 7,14,401 దరఖాస్తులు ఇంకా విచారణ దశలోనే ఉన్నాయి. అభ్యంతరాలు, క్లెయిమ్ పరిష్కారానికి నవంబరు 5 వరకు గడువు ఉంది. మరోవైపు నోటీసుల ప్రక్రియ కొనసాగుతోంది. నవంబరు 11 వరకు నోటీసుల జారీ, హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి నవంబరు 9న తుది ఓటరు జాబితాను కేంద్ర ఎన్నికల కమిషన్ ప్రకటించనుంది.

## వచ్చే నెల నుంచి మరింత పెరగనున్న కరెంట్ బిల్లు

-మొదటిపేజీ తరువాయి

చేపట్టిన ఈఆర్‌సీ ఇందులో వ్యవసాయానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచే వసూలు చేసుకోవాలని డిస్కంలకు తెలిపింది. మిగిలిన రూ.5,420.23 కోట్లను వ్యవసాయేతర కనెక్షన్ల వినియోగదారుల నుంచి వసూలు చేసుకోవచ్చని తెలిపింది. కొత్తగా రైతు డిస్కం ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో ఈ పిటిషన్లను కొంతకాలం పెండింగ్ పెట్టాలని ప్రభుత్వం ఈఆర్‌సీకి గత మార్చిలో విజ్ఞప్తి చేసింది. దాంతో వీటిపై ఉత్తర్వులు జారీ చేయకుండా ఈఆర్‌సీ ఆపేసింది. సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా తాజాగా మళ్లీ ఈఆర్‌సీ ఆదేశాలు జారీ చేసింది.

**ట్రూ-అప్ ఛార్జీలు అంటే?**

కరెంట్ కొనుగోలుకు వాటికి మించి ఖర్చైనా, రెవెన్యూ రాబడి అంచనాల కంటే తక్కువ వచ్చినా దాని లోటును భర్తీ చేసుకునే ప్రక్రియలో వసూలు చేసుకునే సొమ్మునే ట్రూ-అప్ అని అంటారు. ఇలా 2022-23లో విద్యుత్ కొనుగోలుకు అదనంగా చేసిన ఖర్చును, 2023-24 రెవెన్యూ లోటును కలిపి తెలంగాణలో ట్రూ-అప్ ఛార్జీల పేరుతో డిస్కంలు వసూలు చేస్తాయి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో డిస్కంలు ఎంత కరెంటును కొనాలి? వినియోగదారుల నుంచి ఎంత రెవెన్యూ (రాబడి) వస్తుందనే అంచనాలను తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి ప్రతి ఏడాది మార్చిలో ఆమోదించి తదుపరి ఉత్తర్వులను జారీ చేస్తుంది.

**ఉత్తర డిస్కంలో 26 నెలలు, దక్షిణ డిస్కంలో 29 నెలలు**

ట్రూ-అప్ ఛార్జీలను వచ్చే నెల నుంచి జారీ చేసే కరెంటు బిల్లుల నుంచే ప్రారంభించాలని డిస్కంలను ఈఆర్?సీ ఆదేశించింది. 2022-23, 2023-24లలో ప్రతి కనెక్షన్‌కు ఎన్ని యూనిట్లు వాడారనేది అంశాన్ని పరిగణలోకి తీసుకుని పరిశీలించి, మొదటి నెల (నవంబరు) బిల్లులో యూనిట్‌కు 30 పైసలు, ఆ తర్వాత నెల నుంచి 50 పైసల చొప్పున ట్రూ అప్? ఛార్జీలు వసూలు చేయాలని స్పష్టం చేసింది. ఎస్పీడీసీఎల్ సంస్థ(డిస్కం) పరిధిలోని వినియోగదారుల నుంచి వచ్చే 29 నెలలపాటు ఎన్?పీడీసీఎల్? పరిధిలో రాబోయే 26 నెలలపాటు ఈ ట్రూ అప్? ఛార్జీలు వసూలు చేయాలని సూచించింది. సాధారణ కరెంటు బిల్లుకు ఇది అదనపు వసూలు అయినందున వినియోగదారులపై మరింత ఆర్థికభారం పడనుంది. తెలంగాణలో ఉచిత విద్యుత్ విధానం అమలవుతున్న నేపథ్యంలో వ్యవసాయ కనెక్షన్ల వినియోగదారులపై నేరుగా ట్రూ-అప్ ఛార్జీలను విధించరు. వ్యవసాయ రంగానికి సంబంధించిన రూ.2,214.99 కోట్లను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్నే అడగాలని డిస్కంలకు ఈఆర్‌సీ స్పష్టం చేసింది.

**బిల్లులో ప్రత్యేకంగా చూపాల్సిందే**

ట్రూ-అప్ ఛార్జీ ఎంత వసూలు చేస్తున్నారనేది ప్రతినెలా జారీ చేసే కరెంటు బిల్లులో ప్రత్యేకంగా చూపాలని ఈఆర్?సీ చెప్పింది. అది ఏ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిందో నెలవారీ వినియోగ పరిమాణం, వర్తించిన యూనిట్ రేటును కూడా బిల్లులో స్పష్టంగా చూపాలని ఆదేశించింది. ఇతర ఛార్జీలతో ఈ ట్రూ-అప్‌ను కలపకూడదని ఈఆర్?సీ సూచించింది. 2022-23 విద్యుత్ కొనుగోలు అదనపు వ్యయం - రూ.5,186.29 కోట్లు 2023-24 రెవెన్యూలోటు - రూ.2,448.93 కోట్లు మొత్తం ట్రూ-అప్ - రూ.7,635.22 కోట్లు

## కరవు కోరల్లో మండలాలు

-మొదటిపేజీ తరువాయి

సేకరించి, నిబంధనల ప్రకారం కరవు మండలాలను గుర్తించాలని సూచించారు. నైరుతి రుతుపవనాల (జూన్-సెప్టెంబర్) వర్షపాతంతో పాటు 12 ప్రామాణికాంశాలను పరిగణనలోకి తీసుకుని అక్టోబర్ చివరి నాటికి నివేదికను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఎల్ నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించినందున, దీనికి అవసరమైన సమగ్ర సమాచారంతో మరో నివేదికను సిద్ధం చేయాలని సీఎస్ ఆదేశించారు. కరవు పరిస్థితులపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. త్వరలో మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి, ప్రభావిత మండలాలను కరవు ప్రాంతాలుగా ప్రకటించి, రాష్ట్రానికి తగిన ఆర్థిక సాయం అందించాలని కోరనుంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో తెలంగాణలో 17 శాతం వర్షపాతం లోటు నమోదైంది. గతంలో సుమారు 235 మండలాల్లో కరవు పరిస్థితులు ఉండవచ్చని అంచనా వేయగా, తాజా అంచనాల్లో ప్రకారం ఆ సంఖ్య 320కి పెరిగింది.

## వివాహితపై కానిస్టేబుల్ అత్యాచారం..

## వీడియోలతో బెదిరించి రూ.1.30 లక్షలు వసూలు

**జయశంకర్ భూపాలపల్లి :** పదో తరగతి నాటి పరిచయాన్ని ఆసరాగా చేసుకొని ఓ వివాహితపై టీజీఎస్పీ కానిస్టేబుల్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అంతేకాకుండా ఆ వీడియోలను రహస్యంగా చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేశాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతి తన భర్తతో కలిసి కరీంనగర్‌లో నివసిస్తోంది. ఆమెకు పదో తరగతిలో పరిచయమైన ఉదయ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని టీజీఎస్పీ ఎనిమిదో బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. పాత పరిచయంతో ఆమెతో తరచూ ఫోన్‌లో మాట్లాడేవాడు. ఈ ఏడాది మార్చి 3న కరీంనగర్‌లో ఉదయ్ ఆమెపై అత్యాచారం చేశాడు. ఆ దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించాడు. అనంతరం ఆ వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పెడతానంటూ బెదిరిస్తూ పలుమార్లు లైంగికంగా వేధించాడు. అంతేకాకుండా వీడియోలను బయటపెడతానంటూ బెదిరించి ఈ ఏడాది ఆగస్టు 20, 21 తేదీల్లో తన నుంచి రూ.1.30 లక్షలు తీసుకున్నాడు. డబ్బులు పంపిన తర్వాత కూడా నిందితుడి నుంచి వేధింపులు ఆగలేదు.

# సంపాదకీయం

## ఆందోళన కల్గిస్తున్న యువకుల మరణాలు

ఇటీవల కాలంలో పురుషుల మరణాలు పెద్ద సంఖ్యలో చోటుచేసుకుంటున్నాయని తాజాగా ఓ అధ్యయనం వెల్లడించింది. మహిళలతో పోలిస్తే పురుషుల మరణాలు ఆందోళనకర రీతిలో పెరుగుతున్నట్టు పేర్కొంది. ముఖ్యంగా 15 నుంచి 64 ఏళ్ల మధ్య వయసు గల పనిచేసే, కుటుంబాలను పోషించే వయస్సు ఉన్న పురుషులలో ఈ తేడా అత్యంత తీవ్రంగా ఉందని తెలిపింది. నివేదిక ప్రకారం.. తమిళనాడులో గతేడాది నమోదైన మొత్తం మరణాల్లో 4,01,860 పురుషులు కాగా, 2,91,347 మహిళలు ఉన్నారు. మహిళల కంటే పురుషుల మరణాలు ఏకంగా 1,10,513 ఎక్కువ. గత మూడేళ్లుగా పురుషులు, మహిళల మరణాల మధ్య వ్యత్యాసం లక్షకు పైగానే ఉండటం గమనార్హం. 2023లో 1.10 లక్షలు, 2024లో 1.07 లక్షలు, 2025లో 1.11 లక్షలు.వీరిలో దాదాపు 86 శాతం (94,792 మరణాలు) తమ జీవితంలో అత్యంత కీలకమైన ఉత్పాదక దశలో ఉన్నవారే కావడం మరింత ఆందోళనకరం. ప్రజారోగ్య శాఖ డైరెక్టరేట్ ఓ మెడికల్ జర్నల్‌లో ప్రచురించిన 2018-2022 మధ్య పౌర నమోదు వ్యవస్థ డేటా విశ్లేషణ ప్రకారం.. ప్రతి జిల్లాలో 15 ఏళ్ల వయస్సు దాటినవారిలో మహిళల కంటే పురుషుల మరణాలే ఎక్కువగా ఉన్నాయని తేలింది.నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ప్రజారోగ్య నిపుణుడు డాక్టర్ టి. సుందరరామన్ మాట్లాడుతూ.. ఈ గణాంకాలు కేవలం జనాభాకు సంబంధించినవి మాత్రమే కాదని అన్నారు. "చాలా చిన్న వయసులో కుటుంబాలు తండ్రులను కోల్పోతున్నాయి. మహిళలు వితంతువులవుతున్నారు. యువత జీవితాలను కాపాడటానికి మనం పెట్టుబడులు పెట్టాలి" అని ఆయన అన్నారు.గతేడాది 15 నుంచి 24 ఏళ్ల మధ్య వయస్కుల్లో పురుషులు 9,167 మంది, మహిళలు 4,461 మంది ప్రాణాలు కోల్పోయారు. 25 - 34 ఏళ్ల మధ్య వయస్కుల్లో పురుషులు 17,135, మహిళలు 6,177.. 35 - 44 ఏళ్ల మధ్య వయస్కుల్లో పురుషులు 31,585, మహిళలు 11,406 మంది, 45 - 54 ఏళ్ల మధ్య మహిళల కంటే పురుషుల మరణాల సంఖ్య 28,474 ఎక్కువ. 55 - 64 ఏళ్లలో మహిళల కంటే 30,475 మరణాలు ఎక్కువ కాగా.. 70 ఏళ్లు దాటిన తర్వాత ఈ వ్యత్యాసం తగ్గింది. పురుషులు 1,55,093 మంది చనిపోతే.. మహిళలు 1,50,545 మంది ప్రాణాలు కోల్పోయారు.ప్రజా ఆరోగ్య నిపుణుల విశ్లేషణ ప్రకారం పురుషుల మరణాలకు యువతలో ప్రమాదాలు, ఆత్మహత్యలు: రోజుకు సగటున 50 మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లోనూ, అంతే సంఖ్యలో ఆత్మహత్యల వల్ల మరణిస్తున్నారు. గుండె జబ్బులు, పక్షవాతం, కిడ్నీ వైఫల్యం, మధుమేహం, శ్వాసకోశ వ్యాధులు, అలాగే పొగాకు, మద్యం వాడకం వల్ల వచ్చే తీవ్ర అనారోగ్యాలు.మహిళలకు గర్భధారణ, ప్రసవానంతరం ఆరోగ్య పరీక్షలు క్రమంగా జరుగుతాయి. కానీ చాలామంది పురుషులు 40 ఏళ్లు వచ్చే వరకు ఎలాంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం లేదు. తమిళనాడులో నమోదైన మొత్తం 6,93,207 మరణాలలో కేవలం 2,80,856 మరణాలు (41%) మాత్రమే వైద్యపరంగా ధ్రువీకరించనవి. పురుషుల మరణాలలో 42%, మహిళల మరణాలలో 38% మాత్రమే మెడికల్ సర్టిఫికేషన్ పొందాయి.ఆ రాష్ట్రంలో ప్రతి 10 మరణాల్లో 6 ఆసుపత్రుల వెలుపలే జరుగుతున్నాయి. ఆసుపత్రుల బయట జరిగే మరణాలకు గల ఖచ్చితమైన కారణాలను తెలుసుకోవడానికి 'వెర్బల్ అటాప్సీ' వంటి విధానాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.స్వీడన్‌లో 2025లో 46,000 మంది పురుషులు, 46,200 మంది మహిళలు మరణించారు. అక్కడ మరణాల సంఖ్య ఇరు వర్గాల్లో దాదాపు సమానంగా ఉన్నప్పటికీ, స్వీడన్‌లో కేవలం 10% మరణాలు మాత్రమే 65 ఏళ్ల వయస్సు కంటే ముందు జరుగుతాయి. అదే మన దేశంలో అయితే 42% మరణాలు 65 ఏళ్ల కన్నా ముందే సంభవిస్తున్నాయి.దీర్ఘకాలిక వ్యాధులు, రోగాలను గుర్తించేందుకు ఇంటి వద్దకే వైద్య సేవలు, నిర్మాణ కార్మికులకు హెల్త్ చెకప్‌లు అందిస్తున్నారు. కూలీ కోల్పోతామనే భయంతో పగటిపూట ఆసుపత్రులకు రాని పురుషుల కోసం సాయంత్రం వేళల్లో క్లినిక్‌లను నిర్వహిస్తున్నారు. ఇక్కడ బీపీ, షుగర్ తనిఖీలు చేస్తున్నారు. ఉపాధి కోసం ద్విచక్రవాహనాలపై ప్రయాణించే పురుషుల భద్రత దృష్ట్యా రోడ్డు భద్రతా చర్యలను తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉంది. పురుషుల అకాల మరణాలను నివారించడం అనేది కేవలం వారి ఆరోగ్య సమస్య మాత్రమే కాదని, అది కుటుంబ ఆర్థిక భద్రతకు. మహిళలు, పిల్లల భవిష్యత్తుకు రక్షణ అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## ఓటుకు భరోసా ఎవరు?



ఓటు ప్రజాస్వామ్యంలో ఒక సాధారణ గుర్తు కాదు. అది పౌరుడి రాజకీయ హక్కుకు, సమానత్వానికి, పాలనలో భాగస్వామ్యానికి ప్రతీక. అందుకే ఓటర్ల జాబితా రూపకల్పన నుంచి ఓట్ల లెక్కింపు వరకు ప్రతి దశపై ప్రజలకు విశ్వాసం ఉండటం ప్రజాస్వామ్యానికి ప్రాథమిక అవసరం. ఆ విశ్వాసం దెబ్బతింటే సమస్య ఒక పార్టీకి, ఒక ఎన్నికకు లేదా ఒక అధికారికి మాత్రమే పరిమితం కాదు. అది మొత్తం ప్రజాస్వామ్య వ్యవస్థ విశ్వసనీయతకు సంబంధించిన ప్రశ్నగా మారుతుంది. అసలు ప్రజాస్వామ్య ప్రశ్న-'సర్' ప్ర క్రియ ఎంత పారదర్శకంగా, న్యాయబద్ధంగా, ప్రజలు స్వయంగా ధ్రువీకరించగలిగే విధంగా కొనసాగుతున్నది అనేదే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ఎన్నికల పర్యవేక్షణ, నియంత్రణ, దిశానిర్దేశం వంటి విస్తృత బాధ్యతలను ఎన్నికల సంఘానికి అప్పగించింది. ఎన్నికల సంఘం కూడా తనను స్వతంత్ర రాజ్యాంగబద్ధ సంస్థగా పేర్కొంటున్నది. ఈ అధికారంతోపాటు ప్రజల విశ్వాసాన్ని కాపాడే బాధ్యత కూడా ఉంటుంది. ఎన్నికల సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుకూలంగా గానీ, వ్యతిరేకంగా గానీ వ్యవహరించకూడదు. రాజ్యాంగ నిర్మాణ ప్రక్రియలో ప్రాథమిక హక్కులు, రాజకీయ స్వేచ్ఛ వంటి అంశాలపై జరిగిన చర్చలు మన ప్రజాస్వామ్య దృక్పథానికి పునాది వేశాయి. నేటి చర్చ కేవలం ఒక ఎన్నికల కమిషనర్ వ్యక్తిగత వ్యవహారం కాదు. ఇది ఎన్నికల సంస్థాగత స్వతంత్రత, పౌరుడి ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసానికి సంబంధించిన ప్రశ్న. ఎస్‌ఐఆర్‌పై వచ్చిన ఆరోపణలను అవి రాజకీయ ఆరోపణలేనని వెంటనే కొట్టిపారేయడం సరికాదు. ప్రజాస్వామ్యానికి సరైన మార్గం-ఆరోపణలను ఆధారాలతో పరీక్షించడం, ఫలితాలను ప్రజల ముందుంచడం. ఏ ప్రాంతంలో ఎంతమంది ఓటర్లు తొలగింపునకు గురయ్యారు? కారణాలేంది? ఎంతమంది కొత్త ఓటర్లుగా చేరారు? సంబంధిత వ్యక్తులకు నోటీసులు, అభ్యంతరాలు, అప్పీల్‌కు తగిన అవకాశాలు కల్పించారా? తుది జాబితాలో ఎన్ని మార్పులు జరిగాయి? ఈ ప్రశ్నలకు స్పష్టమైన గణాంకాలతో సమాధానాలు రావాలి. ఇది ఎన్నికల సంఘాన్ని బలహీనపరుచడం కాదు. ప్రజలకు సమాచారాన్ని అందించడం ద్వారా దాని విశ్వసనీయతను బలోపేతం చేయడం. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేస్తే సమస్య మొత్తం పరిష్కారమవుతుందని భావించడం కూడా సరైంది కాదు. ఒక వ్యక్తి స్థానంలో మరొకరు రావడం ద్వారా వ్యవస్థాగత లోపాలు తొలగిపోవు. వ్యక్తి మార్పు కంటే వ్యవస్థాగత జవాబుదారీతనం ముఖ్యం. అదే సమయంలో రాజ్యాంగ సంస్థపై తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు మౌనం సమర్థవంతమైన సమాధానం కాదు. ప్రజలకు వివరణ ఇవ్వడం సంస్థ బలహీనత కాదు; అది ప్రజాస్వామ్య బాధ్యత. ప్రజా నిరసనలను పక్కదారి పట్టించేందుకు ఇతర అంశాలను ముందుకు తేవడం కంటే, ప్రజా ప్రాముఖ్యత కలిగిన ప్రశ్నలకు ప్రత్యక్షంగా సమాధానం ఇవ్వడం ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య పద్ధతి. అదే సమయంలో ఆధారాలతో ప్రజల ముందుంచాలి. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వానికే కాదు-విమర్శించే ప్రతి వర్గానికీ ఆధారబద్ధత, బాధ్యత అవసరం. 'సర్'పై వచ్చిన ఆరోపణల ను స్వతంత్రంగా, పారదర్శకంగా, ఆధారాలతో పరిశీలించాలి. అవసరమైతే ఓటర్ల జాబితాలపై నియోజకవర్గాల వారీగా ఆడిట్ నిర్వహించాలి. ఎన్నికల కమిషన్ మౌనం సమాధానం కాదు. తీర్పు కూడా కాదు. ప్రజాస్వామ్యానికి అవసరమైనది వ్యక్తులపై అంధ విశ్వాసం కాదు-వ్యవస్థలపై ప్రజల నమ్మకం. ఆ నమ్మకానికి పునాది పారదర్శకత, స్వతంత్రత, జవాబుదారీతనం. ఓటరు తన పేరు ఓటర్ల జాబితాలో ఉన్నదని, తన ఓటు తనదేనని, అది సక్రమంగా లెక్కించిందని విశ్వసించినప్పుడే ఎన్నిక ప్రజల తీర్పుగా నిలుస్తుంది. ఆ విశ్వాసాన్ని కాపాడటం ఎన్నికల సంఘం తక్షణ బాధ్యత.

## పోటెత్తిన ఆందోళనలు

'విప్లవాల యుగం మనది..విప్లవిస్తే జయం మనది' అని నినదిస్తూ 19వ శతాబ్ది నుంచి 20 శతాబ్దం చివరి దశకం దాకా సాగిన వామపక్ష ఉద్యమాలు చల్లబడ్డాయి. సర్వే సర్వత్రా స్తబ్దత ఏర్పడింది. ఆ శూన్యతలో దేశదేశాల్లో తీవ్ర జాతీయవాదం ముసుగుతో కార్పొరేట్ ఆధిపత్యానికి కొమ్ము కాసే తిరోగామి ప్రభుత్వాలు పుట్టుకు వచ్చాయి. ఊకదంపుడు ఉపన్యాసాల సాంప్రదాయిక రాజకీయ యంత్రాంగాలు అలసి సొలసి మూలకు చేరాయి. ఇక్కడే.. ఈ శూన్యంలో నుంచే పుట్టిన బొద్దింకలు బిలబిలమంటూ బయటకు వస్తున్నాయి. తమకు ఎదురే లేదని విర్రవీగే నిరంకుశ ప్రభుత్వాలకు దడ పుట్టిస్తున్నాయి. చెమటలు పట్టిస్తున్నాయి. ఓ వైపు మనదేశంలో కేంద్రమంత్రిని గద్దె దించగలిగిన విద్యార్థి కిశోరాలు ఇప్పుడు వివాదాస్పద సీఈసీని ఇంటికి పంపేందుకు కదం తొక్కుతుండటం మనం చూస్తున్నాం. ఇదే తరహాలో తాజాగా ప్యారిస్‌లోనూ యువజనులు వీధుల్లోకి వచ్చి ఫ్రెంచ్ సర్కార్ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. రాజధాని ప్యారిస్ మొదలుకుని అన్ని చిన్నాపెద్దా నగరాలు ప్రదర్శనలు, ఊరేగింపులతో దద్దరిల్లుతున్నాయి. ఫ్రాన్స్‌లో విద్యారంగ సంక్షోభం యు వత ఆగ్రహానికి ప్రధాన కారణం. పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో తరగతి గదులు కిక్కిరిసిపోవడం, ఉపాధ్యాయులు, సిబ్బంది కొరత, పైకప్పులు కారడం, భవనాలు దెబ్బతినడం వంటి మౌలిక సమస్యలు విద్యార్థుల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి. ఇది భారత్‌లో సీజేపీ చేపట్టిన బడుల సంస్కరణ ఆందోళన ఈ సందర్భంగా మనకు సహజంగానే గుర్తుకురాక మానదు. అయితే ఫ్రాన్స్‌లో ఆందోళనలు కేవలం విద్యార్థి యువజనులకే పరిమితం కాలేదు. అటు పబ్లిక్‌రంగ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అగ్ని మాపక సిబ్బంది, సివిల్ సర్వెంట్లు కూడా వీధుల్లోకి వచ్చి జీతాలు, ధరల పెరుగుదలపై ఉద్యమిస్తున్నారు. ఇంకా పోలీసులకు స్వీయరక్షణ పేరుతో కర్కష అధికారాలు కట్టబెట్టేందుకు చట్టపరంగా జరిగిన ప్రయత్నం పెద్ద ఎత్తున వ్యతిరేకతకు దారితీసింది. విమర్శకులు దీనిని 'లైసెన్స్ టు కిల్'గా అభివర్ణిస్తున్నారు. మరో యూరప్ దేశమైన స్పెయిన్‌లో గృహ సంక్షోభం చిలికిచిలికి గాలివానగా మారి మధ్యంతర ఎన్నికలకు దారితీయడం ప్రజోద్యమాల పరంపర దావానలంలా వ్యాపించడానికి మరో ఉదాహరణగా నిలుస్తున్నది. ఇండ్ల అద్దెలు తగ్గించేందుకు పెడ్రో సాంచెజ్ నేతృత్వంలోని సోషలిస్టు ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం పార్లమెంటులో మితవాద పార్టీల సహాయ నిరాకరణ వల్ల వీగిపోవడంతో సంక్షోభం తీవ్రమైంది. ఓ వృద్ధురాలిని ఇంటి నుంచి ఖాళీ చేయించడంపై పెల్లుబికిన ప్రజాగ్రహం సార్వత్రిక సమ్మెకు పిలుపు నివ్వడం వరకు పోవడం గమనార్హం. అమెరికా నుంచి యూరప్ వరకు, ఆసియా నుంచి ఆఫ్రికా వరకు యువత వీధుల్లోకి రావడం అనేది ఒక ధోరణిగా ముందుకు వస్తుండటం కనిపిస్తున్నది. ఈ తరహా ప్రజా నిరసనలు సామాజిక అసమానతలు, నిరుద్యోగం వంటి సమస్యల సమిష్టి ఫలితంగా ఉద్భవించాయి. లోతుగా పరిశీలిస్తే, వీటివెనుక యువతకు వ్యవస్థలపై నమ్మకం క్షీణించడం ప్రధాన కారణంగా వ్యక్తమవుతున్నది. యువతలో ఈ ఆగ్రహానికి ముఖ్య కారణం భవిష్యత్తుపై అనిశ్చితి. వాతావరణ మార్పులు, యుద్ధాలు, ఆర్థిక అస్థిరత అన్నీ కలిసి ఒక నిరాశాజనక దృశ్యాన్ని ఆవిష్కరిస్తున్నాయి. తమ భవిష్యత్తు సురక్షితం కాదనే భావన యువతను తీవ్రంగా వేధిస్తున్నది. విద్య పూర్తయ్యాక ఉద్యోగ భద్రత లేకపోవడం, జీవన వ్యయం పెరుగడం, అవకాశాలు కొద్దిమందికే పరిమితమవడం వంటి అంశాలు యువతను ఆవేదనకు గురిచేస్తున్నాయి. సంప్రదాయ రాజకీయాలు ప్రజల సమస్యలకు సమాధానం ఇవ్వలేక పోతున్నాయనే భావన క్రమంగా బలపడుతున్నది. ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు కాకపోవడం యువతలో అసహనాన్ని పెంచుతున్నది. ఫలితంగా, రాజకీయ పార్టీలు, నాయకులను పక్కన పెడుతూ, ప్రజలే నేరుగా వీధుల్లోకి వచ్చి తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇందులో యువత అగ్రగామిగా నిలువడం సహజంగానే జరుగుతున్నది. ఈ ఆందోళనలను ప్రజాస్వామ్యానికి ఒక హెచ్చరికగా చూడాలి. ప్రభుత్వాలు కేవలం నియంత్రణ చర్యలతో కాకుండా, మూల కారణాలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. కొత్తతరం స్వరం మారుతున్నది. ఆ స్వరాన్ని వినడం, అర్థం చేసుకోవడం, సరైన మార్పులు తీసుకురావడం ప్రభుత్వాల బాధ్యత. లేకపోతే, కాక్రోచ్ ఫినామెనా మరింతగా విజృంభించి, సంప్రదాయ రాజకీయ వ్యవస్థల పతనానికి, తద్వారా అరాచకత్వానికి దారితీసే ప్రమాదమున్నదని గుర్తుంచుకోవాలి.

## ఆటల పండుగకు తెర

పక్షం రోజులపాటు ఆసియా ఖండాన్ని ఉర్రూతలూగించిన ఆటల పండుగకు తెరపడింది. మిరుమిట్లుగొలిపే బాణాసంచా వెలుగులతో, సంబరాలు అంబరాన్ని తాకేలా ముగింపోత్సవాన్ని జపాన్‌లోని నగోయ నగరం ఘనంగా నిర్వహించింది. జపాన్ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శిస్తూ.. ఒకటే ఆసియా అన్న నినాదాన్ని చాటి చెప్పింది. ఈ క్రీడా మహోత్సవం ముగిశాక మన ప్రతిభాపాటవాలు ఎలా ఉన్నాయని సమీక్షించుకుంటే ఒకింత నిరాశ కలగక మానదు. మూడేళ్ల క్రితం చైనాలోని హాంగ్జౌలో జరిగిన ఆసియాడ్ విజయంతో పోల్చుకుంటే ఈ ప్రదర్శన పేలవమే. గత క్రీడల్లో 107 పతకాలతో సెంచరీ కొట్టిన మన క్రీడాకారులు.. ఈసారి అంతకంటే తక్కువగా 85 పతకాలతోనే సరిపెట్టుకోవడం క్రీడాభిమానులను బాధించింది. 21 స్వర్ణాలు, 27 రజతాలు, 37 కాంస్యాలతో పతకాల పట్టికలో నాలుగో స్థానానికి పరిమితమయ్యాం. చైనా ఏకంగా 169 స్వర్ణాలు సహా 341 పతకాలతో అగ్రస్థానంతో తన ఆధిపత్యాన్ని చాటుకోగా.. ఆతిథ్యమిచ్చిన జపాన్ 83 స్వర్ణాలతో కలిపి 269 పతకాలతో రెండో స్థానాన్ని దక్కించుకుంది. దక్షిణ కొరియా 150 పతకాలతో నిలిచింది. గత కొన్నేళ్లుగా ఈ మూడు దేశాలే మొదటి మూడు స్థానాల్లో ఉంటూండడం గమనార్హం. ఈ మారు క్రీడల్లో మనం వంద మార్కును చేరలేకపోవడానికి ప్రధాన కారణం అథ్లెటిక్స్, షూటింగ్, బ్యాడ్మింటన్ క్రీడాంశాల్లో వైఫల్యం. గత క్రీడల్లో అథ్లెటిక్స్‌లో భారత్ ఆరు పసిడి పతకాలు సాధిస్తే, తాజా క్రీడల్లో కేవలం ఒకే స్వర్ణానికే పరిమితమయ్యాం. 30 మందితో జపాన్ వెళ్లిన మన షూటర్ల బృందం మూడు స్వర్ణాలు సహా పదిహేను పతకాలతోనే సరిపెట్టుకుంది. బ్యాడ్మింటన్‌లో భారీ అంచనాలున్న తెలుగు షట్లర్లు పీవీ సింధు, సాత్విక్ సాయిరాజ్‌తో పాటు లక్ష్యసేన్‌లాంటి స్టార్లు జపాన్‌లో తేలిపోయారు. బ్యాడ్మింటన్ బృందం ఈసారి టీమ్ విభాగంలో ఒక్క కాంస్యంతోనే స్వదేశానికి చేరుకుంది. నాలుగు దశాబ్దాలుగా కనీసం ఒక పతకమైనా అందుకుంటున్న టెన్నిస్ క్రీడాకారులు ఈసారి రిక్తహస్తాలతో వెనుదిరిగారు. ఆర్చరీలో మాత్రం మనోళ్లు అంచనాలను నిలబెట్టుకుంటూ తొమ్మిది పతకాలతో మెరిశారు. ప్రధానంగా తెలంగాణ అమ్మాయి చికిత, ఆంధ్రప్రదేశ్ ఆర్చర్లు జ్యోతి సురేఖ, ధీరజ్, గణేశ్ మణిరత్నం మెరుగైన ప్రదర్శన కనబరచారు. కబడ్డీ, హాకీ, క్రికెట్‌లలో అమ్మాయిలు, అబ్బాయిలు చాంపియన్లుగా నిలవడంతో భారత్ పతకాల ఖాతా విస్తరించింది. స్వర్ణాలు నెగ్గడంతో హాకీ జట్లకు 2028లో లాస్ ఏంజెల్స్ వేదికగా జరిగే ఒలింపిక్స్‌కు బెర్త్‌లు ఖరారవడం హర్షించదగ్గ పరిణామం. ఇక పతకాలు సాధించిన మన అథ్లెట్లలో ఒక్కొక్కరిది భిన్నమైన నేపథ్యం. వీరిలో చాలామంది పేదరికం నుంచి వచ్చినవారే. అనేక కష్టాలు, కన్నీళ్లను దిగమింగుతూనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్న వీరి ప్రదర్శన గురించి ఎంత చెప్పినా తక్కువే. మన క్రీడాకారుల సామర్థ్యం ప్రశంసించదగినదే. సందేహం లేదు.. కానీ మొత్తంగా మన స్థానం ఎక్కడని ప్రశ్నించుకోవాలి. ప్రతిసారీ చైనాతో పోల్చుకోకున్నా.. జపాన్, దక్షిణ కొరియా, ఉజ్బెకిస్థాన్, ఇరాన్, థాయ్‌లాండ్‌లాంటి దేశాలతో పోల్చి చూసుకుంటే ఒక రకంగా మనం చిన్నబోయినట్టే. క్రీడలకు అంతంత మాత్రమే ఆదరణ కలిగిన ఇరాన్ కూడా 19 స్వర్ణాలతో సత్తా చాటడం చూస్తే, మన ప్రదర్శన ఇంకా మెరుగవ్వాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. పదేళ్ల తర్వాత అత్యున్నత క్రీడా సంగ్రామం ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వాలని భారత్ పట్టుదలగా ఉంది. ఆలోపు దేశంలో క్రీడా సంస్కృతిని మరింత పెంపొందించి నెంబర్‌వన్ కావాలన్న కృత నిశ్చయంతో ఉన్నామన్న కేంద్రం.. అందుకు తగ్గ ప్రణాళికలను పకడ్బందీగా రూపొందించాలి. ప్రతిభావంతులను గుర్తించడమే కాదు.. వారిని అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దేలా కృషి చేయాలి. అత్యున్నత ప్రమాణాలతో కూడిన శిక్షణ ఇప్పించాలి. ఈసారి ఆసియాడ్ పోటీల సన్నాహకాల కోసం భారత క్రీడాకారులపై కేంద్ర ప్రభుత్వం రూ. 700 కోట్లకు పైగా వెచ్చించింది. కానీ ఇది సరిపోవడం లేదు. ఆసియాడ్‌లో కన్నా ఒలింపిక్స్‌లో పోటీ ఎక్కువగా ఉంటుంది. మరో రెండేళ్లలో లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ జరగబోతున్నాయి. ఇప్పుడు సాధించిన విజయాలను స్ఫూర్తిగా తీసుకుంటూనే, తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకొని ముందుకు సాగాలి. అప్పుడే విశ్వ క్రీడారంగాన మన కీర్తిపతాక సగర్వంగా నిలుస్తుంది.

## వినతుల స్వీకరణ...ప్రజా సమస్యల పరిష్కారానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి హామీ



**ఉప్పల్,అక్టోబర్06(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని కలిసి వినతిపత్రాలు అందజేశారు.ప్రజలు వివరించిన సమస్యలను సావధానంగా విన్న పరమేశ్వర్ రెడ్డి,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఉప్పల్ గౌడ సంఘం ప్రతినిధులు శ్మశానవాటిక అభివృద్ధి పనులకు సంబంధించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుమారు రూ.2కోట్లతో శ్మశానవాటికను అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన ఇతర సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని పరమేశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు.చిలుకానగర్‌కు చెందిన సీనియర్ సిటిజన్ల సమస్యలపై బొమ్మగోని దాస్ గౌడ్‌తో పాటు పలువురు ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. సీనియర్ సిటిజన్లు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. చిలుకానగర్ డివిజన్‌లోని ఆనంద్‌నగర్‌లో సీసీ రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు కోరారు.దీనిపై స్పందించిన పరమేశ్వర్ రెడ్డి మున్సిపల్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టేలా మార్గం సుగమం చేశారు.హెచ్‌ఎంటీ నగర్‌లో నిర్వహించనున్న శ్రీనివాస కల్యాణ మహోత్సవానికి కమిటీ అధ్యక్షుడు ఏటుజెడ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డిని ఆహ్వానించారు.స్వామివారి కల్యాణ మహోత్సవానికి తప్పకుండా హాజరవుతానని ఆయన తెలిపారు. అలాగే శ్రీదేవిశరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించి ఉప్పల్ శ్రీమహంకాళి దేవాలయ ప్రతినిధులు,ఓల్డ్ రామంతాపూర్ ఆనంద్‌నగర్ యంగ్‌మెన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని అమ్మవారి మండపం ప్రతినిధులు పరమేశ్వర్ రెడ్డిని కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు.

## రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిలో స్వచ్ఛభారత్ కార్యక్రమం..



**రామంతాపూర్,అక్టోబర్06(సూర్యరేఖ)**భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25ఏళ్ల ప్రజాసేవా,సమర్థవంతమైన పాలనా ప్రస్థానాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న “సేవా సంకల్ప్ అభియాన్”లో భాగంగా రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిలో శ్రమదానం,పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. రామంతాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే,బీజేపీ రాష్ట్ర నాయకులు ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై స్వయంగా శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ...పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని అన్నారు.ప్రజల్లో స్వచ్ఛతపై అవగాహన పెంచడంతో పాటు ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు.స్వచ్ఛభారత్ అనేది కేవలం ఒక కార్యక్రమం కాదని,ప్రతి పౌరుడి బాధ్యతగా మారాలని ఆయన అన్నారు.ఆసుపత్రులు, పాఠశాలలు,కాలనీలు,ప్రజా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు,యువత,స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరారు.ప్రధాని నరేంద్రమోదీ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో “సేవా సంకల్ప్ అభియాన్”ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజ సేవ,పరిశుభ్రత,పేదలకు అండగా నిలవడం వంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవ చేయడమే బీజేపీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బండారు శ్రీవాణి,మేడ్చల్--మల్కాజ్‌గిరి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్, బీజేపీ నాయకులు తిండేరు హనుమంతరావు, తాళ్ల బాలకృష్ణ గౌడ్,శాగా రవి,దర్శనాల సుధాకర్, పెంటమ్ శైలేందర్,పలుగుల అంజయ్య పటేల్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఎల్లా చారి,ఊర నగేష్ గుప్తా, బొడ్డుపల్లి ఆనంద్,తమ్మలి రవి,నాసు సతీష్, బొడ్డుపల్లి శ్రీనివాస్,మహేశ్వర్ రెడ్డి,భరత్ నిరంజన్ గౌడ్,నరసింహ,పిసరి శంకర్,బాలరాజ్,సురేష్, సాయినాథ్, శివ,ప్రవీణ్, హేమంత్,విశాల్,అనిల్, ముఖేష్ తదితరులతో పాటు మహిళా నాయకురాళ్లు అంబటి భాగ్యలక్ష్మి,భోగాల అరుణ, సువర్ణ షిండే,వీణ,స్రవంతి కొండేరు,శీలం సుధా, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ భూతం నుంచి ప్రపంచాన్ని కాపాడాలి..

### వన్యప్రాణి వారోత్సవాల్లో ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమం..



**నెన్నెల,అక్టోబర్06(సూర్యరేఖ)** జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా కుశ్నేపల్లి రేంజ్ ఆఫీస్ పరిధిలో అటవీశాఖ సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అటవీ క్షేత్రాధికారి పి.దయాకర్ తెలిపారు. పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి ప్రజలకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా అటవీ క్షేత్రాధికారి పి.దయాకర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ భూతం నుంచి ప్రపంచాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా వన్యప్రాణులు,అటవీ ప్రాంతాలను రక్షించవచ్చని తెలిపారు.ప్రజలు అవసరమైన చోట మాత్రమే ప్లాస్టిక్‌ను వినియోగించి,వీలైనంత వరకు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి స్వచ్ఛమైన,ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు.కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే అక్రమ కేసులా.



**చెన్నూర్,అక్టోబర్06(సూర్యరేఖ)** ప్రజా సమస్యలపై ప్రశ్నించినందుకు తమపై అక్రమంగా కేసులు నమోదు చేశారని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ఈ కేసుకు సంబంధించి మంగళవారం చెన్నూరులోని జూనియర్ సివిల్ కోర్టుకు బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు.కోర్టుకు హాజరైన వారిలో బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ మాజీ యువజన అధ్యక్షుడు వేముల శ్రీకాంత్ గౌడ్,చెన్నూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భూక్య రాజకుమార్ నాయక్,మాజీ ఎంపీటీసీ ఆత్కూరి రాము,మండల నాయకులు గుడిమల్ల వెంకటేశ్వర్లు,భీమారం మాజీ ఎంపీటీసీ జల్లంపెల్లి తిరుపతి,మాజీ మండల యువజన అధ్యక్షుడు పంతంగి సాయికిరణ్,మాజీ గ్రామ అధ్యక్షుడు వేముల ప్రణీత్ గౌడ్,తెలంగాణ ఉద్యమకారుడు దుర్గంలాజర్,నాయకులు అజమిర విజయరాజు,జగన్నాదుల రాజు,సుంకరి భూమేష్, చెవుల నరేష్,దారావత్ సారయ్య,దుర్గం రమేష్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించినందుకే కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు.ప్రజా సమస్యలను ప్రశ్నించే హక్కును అడ్డుకోవడం సరికాదన్నారు.రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను ప్రభుత్వం రాజకీయంగా ఉపయోగించుకుంటోందని విమర్శించారు.ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సైతం పోలీసులు అడ్డుకున్నారని ఆరోపించారు.ఎన్ని కేసులు పెట్టినా,ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని తెలిపారు. ఎన్నికల హామీలను అమలు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతల నిరసన

### నిరసనలో పాల్గొన్న హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ రెడ్డి




**హబ్సిగూడ,అక్టోబర్06(సూర్యరేఖ)** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలు,ఓట్ల తొలగింపు, అవకతవకలను నిరసిస్తూ ఏఐసీసీ,ఇండియా కూటమి ఇచ్చిన పిలుపు మేరకు,టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ వద్ద మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ, అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు.జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం కలెక్టర్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు. డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సీగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి,ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హబ్సీగూడకు చెందిన ఉప్పల్ ఏబ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతల బాబురావు,హబ్సీగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసునాయక్,సుమన్ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,యూత్ కాంగ్రెస్,ఓబీసీ సెల్,మైనారిటీ సెల్,ఎస్సీ సెల్, మహిళా కాంగ్రెస్,అఖిలపక్ష నాయకులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ఆక్రమణపై జీహెచ్ఎంసీకి ఫిర్యాదు ఎల్లారెడ్డిగూడలో ట్రాఫిక్ తిప్పలు..

### చర్యలకు స్థానికుల డిమాండ్






**జూబ్లీహిల్స్,అక్టోబరు06(సూర్యరేఖ)**యూసఫ్‌గూడ సర్కిల్-18పరిధిలోని ఎల్లారెడ్డిగూడలో రోడ్డు ఆక్రమణలపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇంటి నంబరు 8-3-342 నివాసి రోడ్డును ఆక్రమించి, టీషాప్ వ్యాపారానికి అద్దెకు ఇచ్చినట్లు వారు ఆరోపిస్తున్నారు.ఆర్‌సీసీ కాంక్రీట్‌తో ప్లాట్‌ఫామ్‌ను,మెట్లను నిర్మించాడని పేర్కొంటూ జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్‌కు స్థానికులు గుంటి వినాయక్, యెర్ర నగేశ్ మంగళవారం ఫిర్యాదు చేశారు.ఈ రోడ్డు పశ్చిమం,ఉత్తరం రెండు వైపులా ఆక్రమణకు గురికావడంతో రహదారి బాటిల్‌నెక్‌లా మారిందని వారు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. నిత్యం తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందని చెబుతూ జీహెచ్ఎంసీ అధికారి దృష్టికి తీసుకెళ్లారు. సమీపంలో పెద్ద ఎత్తున హాస్టల్ యూనిట్లు ఉండటం వల్ల నిత్యం జనంతో ఎల్లారెడ్డిగూడ ప్రాంతం రద్దీగా ఉంటుందన్నారు.స్థానికంగా జరిగే రోడ్డు ఆక్రమణల వల్ల ట్రాఫిక్ తిప్పలు ఏర్పడడమే కాకుండా, అంబులెన్స్ వంటి అత్యవసర సేవలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై వెంటనే స్పందించి, ఆక్రమణలను తొలగించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ఎల్లారెడ్డిగూడ నివాసితులు గుంటి వినాయక్, యెర్ర నగేష్ మున్సిపల్ కమిషనర్ కు విన్నవించారు.

## ప్రమాద బాధితులను పరామర్శించిన దుర్గం చిన్నయ్య..



**బెల్లంపల్లి,అక్టోబర్06(సూర్యరేఖ)** నియోజకవర్గం బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లి గ్రామంలో గ్యాస్ సిలిండర్ ప్రమాదానికి గురైన యధానవేణి రాజయ్య కుమారుడు వసంత్‌ను, అలాగే బైక్ ప్రమాదానికి గురైన పానగంటి సాయిని బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ బాధితులకు మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ,మాజీ ఎంపీపీ పొట్లపల్లి సుభాష్‌రావు,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగం గణేష్‌గౌడ్,మండల బీఆర్ఎస్‌వై అధ్యక్షుడు కొత్తపల్లి మహేందర్, బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్,బీఆర్ఎస్ నాయకులు పాయవేని మల్లేష్,పోలవేణి శ్రీనివాస్, ఆగిడి వెంకటేశ్వర్లు, అట్కపురం బాపు,తోకల రమేష్, గంధం తిరుపతి,అయిల్ల కృష్ణ,ఎదునూరి ప్రభాకర్, ధర్మేందర్,వేల్పుల శ్రీనివాస్,మధుకర్,సుమన్, లవన్, రాయమల్లు, రాకేష్,రాజకుమార్,కోల మహేష్, అంజయ్య, ఉదయ్ ,సమ్మయ్య,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి కావాలని తిరుమల శ్రీవారిని కోరుకున్నా..

### మాజీ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్



**చిలుకానగర్,సెప్టెంబర్06 (సూర్యరేఖ)** చిలుకానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ దంపతులు మంగళవారం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ మాట్లాడుతూ...తిరుమల శ్రీవారిని దర్శించుకునే మహాభాగ్యం లభించడం ఆనందంగా ఉందన్నారు .తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో,సుభిక్షంగా ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలంటే కేసీఆర్ మళ్లీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని మనస్ఫూర్తిగా శ్రీవారిని కోరుకున్నట్లు బన్నాల గీతా ప్రవీణ్ తెలిపారు.

# రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లు,పండ్ల పంపిణీ..





ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ ఎస్ ప్రభాకర్

**రామంతాపూర్,అక్టోబర్06(సూర్యరేఖ)** ప్రధానమంత్రి నరేంద్రమోదీ 25ఏళ్ల ప్రజాసేవ, సమర్థవంతమైన పాలనా ప్రస్థానాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న"సేవా సంకల్ప్ అభియాన్"లో భాగంగా రామంతాపూర్ హోమియోపతి ఆసుపత్రిలో రోగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.బీజేపీ మేడ్చల్--మల్కాజ్‌గిరి ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఆయన స్వయంగా దుప్పట్లు,పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... ,,సమాజంలోని ప్రతి వర్గానికి అండగా నిలిచి, అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం భారతీయ సంస్కృతిలోని సేవా స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు.ప్రజాసేవ కేవలం రాజకీయ కార్యక్రమాలకే పరిమితం కాకుండా,బాధితులు,నిరుపేదలకు అవసరమైన సమయంలో మానవతా దృక్పథంతో అండగా నిలవడమే నిజమైన సేవ అని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజాసేవా ప్రస్థానాన్ని స్ఫూర్తిగా తీసుకుని "సేవా సంకల్ప్ అభియాన్"ద్వారా ప్రజలకు మరింత చేరువగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఆరోగ్యం,పరిశుభ్రత,సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్,డివిజన్ అధ్యక్షులు,బీజేపీ నాయకులు,మహిళా నాయకురాళ్లు,కార్యకర్తలు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలి..





రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి:

మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి

కరస్‌గుత్తి సబ్‌స్టేషన్ ముట్టడి..రోడ్డు పనుల కోసం పాదయాత్ర,ధర్నా..

**నాగల్‌గిద్ద,అక్టోబర్06(సూర్యరేఖ)** మండల పరిధిలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారులు అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్ రెడ్డి అన్నారు.కారముంగి నుంచి కరస్‌గుత్తి వరకు రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ..తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కరస్‌గుత్తిలో ఆసుపత్రి,గిరిజన గురుకుల కళాశాల ఏర్పాటుతో పాటు కరస్‌గుత్తి నుంచి మోర్గి వరకు డబుల్ లైన్ రోడ్డు తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మండలంలోని పలు గ్రామాలు,తండాలకు రోడ్లు మంజూరు చేసినప్పటికీ వాటిని పూర్తి చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు.రోడ్లు సరిగా లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ కార్యకర్తలతో కలిసి కరస్‌గుత్తిలోని సబ్‌స్టేషన్‌ను ముట్టడించారు. అనంతరం కరస్‌గుత్తి గ్రామచౌరస్తాలో రోడ్డు నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు రవికుమార్ పటేల్,లక్ష్మణ్ జాదవ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పండరి,నాయకులు ముజాముల్, మాల్గొండ,అంజిరెడ్డి,శ్రీధర్ పటేల్,భీమన్న,శ్రావణ్, కృష్ణ ప్రసాద్,రాజ్‌కుమార్,అశోక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి,సీఐ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రతి కార్యకర్త బాధ్యత..

గెలుపే లక్ష్యంగా సమష్టిగా ముందుకు సాగాలి..

ఉప్పల్ అసెంబ్లీ ఓటర్ నమోదు కన్వీనర్ గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఓటర్ నమోదు కార్యక్రమం..





**మల్లాపూర్,అక్టోబర్06(సూర్యరేఖ)** రాబోయే మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బీజేపీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ మేరకు ఉప్పల్ నియోజకవర్గ స్థాయి ఓటర్ నమోదు సన్నాహక సమావేశం మల్లాపూర్‌లోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో ఉప్పల్ అసెంబ్లీ ఓటర్ నమోదు కన్వీనర్ గొనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ప్రతి డివిజన్ నుంచి ఒక కన్వీనర్,ఇద్దరు సహ కన్వీనర్లను ఆహ్వానించారు. ముఖ్యఅతిథిగా మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరివర్ధన్ రెడ్డి,ముఖ్యవక్తలుగా ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ కాటిపల్లి జనార్దన్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలు,గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియపై కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్‌ను ఓటరుగా నమోదు చేయించేందుకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు.జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ మహేందర్,సహ కన్వీనర్ శ్రీవాణి కూడా సమావేశంలో పాల్గొని ఓటర్ నమోదు ప్రక్రియపై వివరించారు.కార్యక్రమం కన్వీనర్ గొనె శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించగా,సహ కన్వీనర్లు మల్క ప్రకాష్,గీతారాణి,రజినీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శైలేష్ రెడ్డి,మార్నినేని ఫణీంధర్,డప్పు దత్తసాయి, పోటీ చేసిన కార్పొరేటర్ అభ్యర్థులు అనిత పద్మారెడ్డి, కాసుల సురేందర్ గౌడ్,వినోద్‌తో పాటు బీజేపీ సీనియర్ నాయకులు గొనె అంజయ్య,ఎనుముల మహేష్,గడ్డం సాయికిరణ్,బెకిరి రవీందర్ రెడ్డి, విద్యాసాగర్,నాగమణి,చిత్తారి ముదిరాజ్,వెంకటేష్, విజయ్ ,ముత్యంరెడ్డి,కేశవరం యాదగిరి చారి, సందీప్ యాదవ్,పాదం వెంకటేష్,కొండల్ రావు, ఉదయ్ కిరణ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చుతో కాలనీకి రోడ్డు వేయించిన ఉప్పరి లక్ష్మణ్ సాగర్

ఏళ్లుగా వేధిస్తున్న రహదారి సమస్యకు పరిష్కారం.. కాలనీవాసుల హర్షం.



**నారాయణఖేడ్,అక్టోబర్06(సూర్యరేఖ)** సంజీవనరావుపేట గ్రామంలోని తోట చివరి కాలనీలో చాలాకాలంగా నెలకొన్న రహదారి సమస్యకు ఉప్పరి లక్ష్మణ్ సాగర్ తన సొంత నిధులతో పరిష్కారం చూపించారు.రోడ్డు సౌకర్యం లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారేది.కాలనీవాసుల ఇబ్బందులను తెలుసుకున్న ఉప్పరి లక్ష్మణ్ సాగర్ వెంటనే స్పందించి,ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా తన సొంత ఖర్చులతో రహదారి మరమ్మతు పనులు చేపట్టారు.అవసరమైన ప్రాంతాల్లో కొత్తగా రోడ్డు వేయించారు.రోడ్డు పనులు పూర్తికావడంతో తోట చివరి కాలనీకి రాకపోకలు సులభతరమయ్యాయి.చాలాకాలంగా ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కావడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు.ప్రజల ఇబ్బందులను గుర్తించి సొంత నిధులతో రహదారి పనులు చేపట్టిన ఉప్పరి లక్ష్మణ్ సాగర్ సేవాభావాన్ని గ్రామ విద్యావేత్తలు,ప్రముఖులు,గ్రామ పెద్దలు, కాలనీవాసులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన పారిశుద్ధ్య కార్మికుడికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శ



**నాచారం,అక్టోబర్06(సూర్యరేఖ)** నాచారం డివిజన్‌లో పారిశుద్ధ్య కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న నాగారం నరసింహ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు.అక్టోబర్ 2వ తేదీ ఉదయం విధుల్లో భాగంగా హబ్సిగూడ వద్ద రహదారిని శుభ్రం చేస్తుండగా,అకస్మాత్తుగా వచ్చిన ఓవాహనం ఆయనను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో నరసింహ రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదం అనంతరం నరసింహను సనత్‌నగర్‌లోని ఈఎస్ఐ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న నరసింహను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని,అందుతున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం నరసింహ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఈఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ జయను కలిసి నరసింహకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, గంధం నాగేశ్వరరావు, నాగారంబాబు, ఎస్ఎఫ్ఏ ఏకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9వ పోషణ మాసం కార్యక్రమం..

అందోల్ జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ కృష్ణారెడ్డి

వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ(చిట్టిబాబు).






**అందోల్ ప్రతినిధి, అక్టోబర్06 (సూర్యరేఖ)** ఈనెల 9వ తేదీన పోషణ మాసం కార్యక్రమం ఐసిడిఎస్ జోగిపేట వారి ఆధ్వర్యంలో 16వ వార్డు స్థానిక అవుసలి సంఘంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మంగళవారం గర్భిణీ స్త్రీలు,కిశోర బాలికలు తీసుకోవాల్సిన పోషకాహారం, పరిశుభ్రత లు గురించి విపులంగా వివరించారు.ఈ కార్యక్రమంలో ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి,వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ(చిట్టి బాబు)స్థానిక 16వార్డు కౌన్సిలర్ పట్లోల శ్రీనివాస్,జిల్లా శిశు సంక్షేమశాఖ అధికారి లలిత కుమారి,ఐసిడిఎస్ సిడిపిఓ మధులతగ,మెప్మా టిఎంసి బిక్షపతిగౌడ్,ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## ఉత్పత్తి లక్ష్యాలపై సింగరేణి దృష్టి..



**మందమర్రి,అక్టోబర్06(సూర్యరేఖ)** మందమర్రి ఏరియాలో 2026-27,2027-28 ఆర్థిక సంవత్సరాల బొగ్గు ఉత్పత్తి,ఓవర్‌బర్డెన్ తొలగింపు, గనుల అభివృద్ధి లక్ష్యాల సాధనపై ఆన్యువల్ ప్లాన్, టార్గెట్ కమిటీలు మంగళవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించాయి.ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం జరిగింది.కార్పొరేట్ కార్యాలయం నుంచి విచ్చేసిన కమిటీ సభ్యులు జీఎంలు దేవేందర్, నరసింహారావు,డీజీఎం గాబ్రియేల్‌రాజు,గని మేనేజర్ ప్రసాద్‌తో పాటు ఏడుగురు అసోసియేటెడ్ అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.వారికి ఏరియా ఉన్నతాధికారులు ఘనంగా స్వాగతం పలికారు.2026-27ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు సాధించిన నెలవారీ బొగ్గు ఉత్పత్తి,ఓబీ తొలగింపు పురోగతిని కమిటీ పరిశీలించింది. మిగిలిన నెలల్లో నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించింది.2027-28 సంవత్సరానికి ప్రతిపాదించిన ఉత్పత్తి లక్ష్యాలు, వాటి సాధనకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికలను అధికారులు వివరించారు.ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తి,ఓబీ తొలగింపుతో పాటు భూగర్భ గనుల్లో డెవలప్‌మెంట్, డిపిల్లరింగ్ పనుల పురోగతిని సమీక్షించారు.ఉద్యోగులు,కార్మికుల ఉత్పాదకత,భారీ యంత్రాల పనితీరు,వాటి గరిష్ఠ సామర్థ్య వినియోగంపై అధికారులకు సూచనలు చేశారు.అదేవిధంగా గనుల విస్తరణకు కీలకమైన భూసేకరణ,పునరావాసం--పునరావాస పునరుద్ధరణ (ఆర్‌అండ్‌ఆర్),పర్యావరణ,అటవీ అనుమతుల స్థితిగతులపై ఆరా తీశారు.లక్ష్య సాధనలో ఎదురవుతున్న సాంకేతిక, క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలపై చర్చించారు.అవసరమైన వనరులు,కార్పొరేట్ స్థాయి సహకారం అందిస్తామని కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మందమర్రి ఏరియాలోని వివిధ గనుల ఏజెంట్లు,ప్రాజెక్టు అధికారులు,గని మేనేజర్లు,వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల నేపథ్యంలో హస్తాల వీరభద్రస్వామి ఆలయంలో శ్రమదానం..

కోనేరు పరిసరాల్లో భారీగా స్వచ్ఛత కార్యక్రమం..





**రాజేంద్రనగర్,అక్టోబర్06 (సూర్యరేఖ):** త్వరలో జరగనున్న విజయదశమి ఉత్సవాలను పురస్కరించుకుని చింతల్‌మెట్‌లోని హస్తాల వీరభద్రస్వామి దేవస్థాన ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు కలిసి భారీ పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలయ పరిసరాలతో పాటు చారిత్రక కోనేరు ప్రాంతంలో దట్టంగా పెరిగిన చెట్లు,ముళ్లపొదలు, పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు.జేసీబీ యంత్రం సహాయంతో కోనేరు పరిసరాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగిస్తూ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.దసరా ఉత్సవాల సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమదానం చేపట్టినట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.హస్తాల వీరన్న కోనేరు పునరుద్ధరణ,పరిశుభ్రతపై గత కొద్దిరోజులుగా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.భక్తులు కోనేరు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు అనువుగా పరిసరాలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు.పురాతనమైన,ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా గుర్తింపు ఉన్న హస్తాల వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా,ఆహ్లాదకరంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా ఆలయాల పరిశుభ్రత,పారిశుధ్య పరిరక్షణకు భక్తులు కూడా తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా హస్తాల వీరభద్రస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు టి.అంజన్‌కుమార్,వై.శ్రీధర్,బొక్కా బాల్‌రెడ్డి, కొమురయ్య, నరసింహ,నాగేశ్వర్,పుల్లారెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్, నరేందర్,ఉపేందర్,శ్రీపాల్‌రెడ్డి,నర్సింగి యాదవ్,మనోజ్,చిన్న,సీనులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన మాజీ మంత్రి తలసాని జన్మదిన సంబరాలు..





**అమీర్ పేట,అక్టోబర్06(సూర్యరేఖ)** మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన సంబరాలు అంబరాన్ని అంటాయి.మంగళవారం ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని సనత్ నగర్ డివిజనులోని స్వామిటాకీస్,బస్టాండ్ వద్ద,అమీర్ పేటలోని సత్యం థియేటర్ సర్కిల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.సనత్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలను బాల్ రెడ్డి,నాయకుడు ఖలీల్, అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు.కేక్ కటింగ్ చేసిన అనంతరం స్వామి టాకీస్ ప్రాంతంలో అన్నదానం, సత్యం థియేటర్ సర్కిల్లో రక్తదాన శిబిరం, అన్నదానం ప్రారంభించారు.పలువురి పండ్లు, మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ...ప్రజల ప్రేమాభిమానాలు తలసాని శ్రీనివాస్ యాదవ్ కు మెండుగా ఉన్నాయన్నారు.మంచి నాయకుడిగా రాజకీయ వర్గాల్లో గుర్తింపు పొందారని కొనియాడారు.నాయకులు,కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా నిలుస్తారని పేర్కొన్నారు.అటువంటి తలసాని శ్రీనివాస్ యాదవ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని సాయికిరణ్ యాదవ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సనత్ నగర్ డివిజన్ నాయకులు సురేష్ గౌడ్,కరుణాకర్ రెడ్డి,రాజేష్ ముదిరాజ్,కొలన్ భూపాల్ రెడ్డి,ఆకుల రాజు, శేఖర్,సమిఉల్లా,జమీర్,ఇబ్రహీం,పురుషోత్తం, అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు నామన సంతోష్ కుమార్,దాడి ప్రవీణ్ రెడ్డి,అశోక్ యాదవ్,గుడిగే శ్రీనివాస్ యాదవ్, కూతురు నర్సింహ,కట్టా బలరాం,బాసా లక్ష్మీ,దుర్గ, రాణికౌర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలి..

అఖిలపక్షం ఆధ్వర్యంలో హైదరాబాదు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా




**హైదరాబాద్,అక్టోబర్06(సూర్యరేఖ)** కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి మ్యారేజ్ కుమార్ ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో మెరుపు ధర్నా నిర్వహించారు.కాంగ్రెస్, సిపిఎం,సిపిఐ,తెలంగాణ జన సమితి,సిపిఐఎంఎల్ న్యూడ్ డెమోక్రసీ,మాస్ లైన్ తదితర పార్టీల ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు లకిడి కపుల్ లోని కలెక్టర్ కార్యాలయం వచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి సభ్యుడు కోదండరాం హాజరై మాట్లాడుతూ...ఎన్నికల అధికారి నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిపోయి అధికార పక్షానికి తొత్తులుగా మారారని ఆరోపించారు.ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను తొలగిస్తూ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం. నరసయ్య,జన సమితి నాయకులు బైరి రమేష్, సలీంపాషా,అరుణ్ కుమార్ బట్టల రామచందర్, జశ్వంత్ కుమార్,రమేష్ ముదిరాజ్,హనుమంత రెడ్డి,జి.మధు,సర్దార్ వినోద్ కుమార్,జైపాల్ రెడ్డి, లక్ష్మణ్,సయ్యద్ ఇస్మాయిల్,సయ్యద్ అబ్రా,రసూల్ సదానంద్,నరేందర్,శంకర్,రవీందర్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణను విజయవంతం చేయాలి..

నూతన ఓటర్లకు ఫారం--6పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు ర్యాల రాజేందర్ యాదవ్





**సికింద్రాబాద్,మెట్టుగూడ 06(సూర్యరేఖ)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం రెండో దశ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా మెట్టుగూడలో కాంగ్రెస్ పార్టీ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి నూతన ఓటర్లకు ఫారం--6లను పంపిణీ చేశారు.అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ర్యాల రాజేందర్ యాదవ్ కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజన్ రఘు,శ్రీను,మహిళా నాయకురాలు రూత్ క్లారి,కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## దేవ్‌నార్ పాఠశాలలో మాజీమంత్రి తలసాని జన్మదిన వేడుకలు..








**అమీర్ పేట,అక్టోబరు06(సూర్యరేఖ)** బేగంపేట్‌లోని దేవ్‌నార్ అంధుల పాఠశాలలో మాజీ మంత్రి,సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం నిర్వహించిన ఈ వేడుకల్లో బేగంపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరితో కలిసి బిఆర్ఎస్ యువనేత తలసాని సాయికిరణ్ యాదవ్ పాల్గొన్నారు.పాఠశాలలోని విద్యార్థులకు పండ్లను పంపిణీ చేయడంతో పాటు ప్రత్యేకంగా నిర్వహించిన అన్నదానం ప్రారంభించారు.ఈ సందర్భంగా సాయికిరణ్ యాదవ్ మాట్లాడుతూ.. .సమాజ సేవలో నిజమైన సంతోషం దాగి ఉందన్నాను.తన తండ్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని దివ్యాంగ విద్యార్థుల మధ్య వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎం. స్నేహలక్ష్మి



**హైదరాబాద్,అక్టోబర్ 06(సూర్యరేఖ)** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబర్‌పేట్ మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జీబీహెచ్ఎస్ హిమాయత్‌నగర్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)గా పనిచేస్తున్న ఎం.స్నేహలక్ష్మి ఎంపికై పురస్కారం అందుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, బోధనలో వినూత్న పద్ధతులను అవలంబిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నందుకు ఆమెను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అంబర్‌పేట్ శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్, హిమాయత్‌నగర్ జోన్ జిల్లా విద్యాశాఖ అధికారి,అంబర్‌పేట్ మండల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ తదితరుల సమక్షంలో ఎం.స్నేహలక్ష్మికి ఉత్తమ ఉపాధ్యాయురాలి పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఎం.స్నేహలక్ష్మిని అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు.

## గోశాల,వేద పాఠశాలకు స్థలం కేటాయించాలి..

తహసీల్దార్‌కు బ్రాహ్మణ సేవా సమితి వినతి..



**బెల్లంపల్లి,అక్టోబర్06 (సూర్యరేఖ)**బెల్లంపల్లి పట్టణంలో గాయత్రీ మాత ఆలయంతో పాటు గోశాల,యాగశాల,వేద పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు మంగళవారం తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం సమర్పించారు.స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ...బ్రాహ్మణ కుటుంబాలు వివిధ ఆధ్యాత్మిక,సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు సరైన స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గాయత్రీ మాత ఆలయం,గోశాల, యాగశాల, వేద పాఠశాల కోసం ప్రభుత్వ స్థలం కేటాయిస్తే బ్రాహ్మణ సమాజంతో పాటు పట్టణ ప్రజలకు కూడా ఆధ్యాత్మిక,సాంస్కృతిక కార్యక్రమాలకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ విషయమై ఇప్పటికే ఎమ్మెల్యే గడ్డం వినోద్,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌కు వినతిపత్రాలు సమర్పించినట్లు తెలిపారు. ఈ అంశంపై ఉన్నతాధికారులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు సానుకూలంగా స్పందించి స్థలం కేటాయింపునకు తమవంతు సహకారం అందించాలని బ్రాహ్మణ సేవా సమితి సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు వివిఎస్ శ్రీనివాస్ రావు,కోశాధికారి జగన్మోహనాచారి, సలహాదారు రాంభట్ల హరీష్ శర్మ, రాంపల్లి వెంకన్నతో పాటు ఇతర ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పర్‌పల్లిలో రేషన్ కార్డుల పంపిణీపై బీజేపీ నేత బొక్కా బాల్‌రెడ్డి ఆగ్రహం..





కేంద్ర ప్రభుత్వ పాత్రను,ప్రధాని మోదీ చిత్రాన్ని విస్మరించారని ఆరోపణ..

**రాజేంద్రనగర్,అక్టోబర్06(సూర్యరేఖ)** ఉప్పర్‌పల్లిలో నిర్వహించిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పాత్రను,ప్రధాని నరేంద్రమోదీ చిత్రాన్ని విస్మరించడంపై బీజేపీ నేత బొక్కా బాల్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదలకు ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 80 కోట్లకు పైగా లబ్ధిదారులకు ఆహార ధాన్యాలు అందిస్తున్నట్లు తెలిపారు.ప్రస్తుతం సుమారు 80కోట్ల మంది ఉచిత ఆహార ధాన్యాలు పొందుతున్నట్లు కేంద్ర ప్రభుత్వ గణాంకాలు వెల్లడిస్తున్నాయని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం పేదల ఆహార భద్రత కోసం నిధులు భరిస్తున్నప్పటికీ,ఉప్పర్‌పల్లిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని ప్రస్తావించకపోవడం సముచితం కాదని బొక్కా బాల్‌రెడ్డి అన్నారు.రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రాలను మాత్రమే ముద్రించారని,ప్రధాని మోదీ పేరు లేదా చిత్రానికి చోటు కల్పించలేదని ఆయన ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అందుతున్న ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేయడం సరికాదని ఆయన విమర్శించారు.పేదల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆహార భద్రతా కార్యక్రమాల గురించి ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొక్కా బాల్‌రెడ్డి,ఉప్పర్‌పల్లి రేషన్ డీలర్ నరసింహ,ఎర్రబోడ రేషన్ డీలర్ తిరుపతిరెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,నరేందర్,భూపాల్,మనోజ్‌తో పాటు లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాటేదాన్‌లో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..





పంపిణీ కేంద్రాల నిర్వహణలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి:

ఎస్.వెంకటేష్

**రాజేంద్రనగర్,అక్టోబర్6(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ డివిజన్‌లో డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాటేదాన్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై పౌరసరఫరాల శాఖ అధికారులు,మైలార్‌దేవ్‌పల్లి,ప్రగతి కాలనీ,బాబుల్‌రెడ్డినగర్,కాటేదాన్ ఆటోస్టాండ్ రేషన్ దుకాణాల డీలర్లతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ... నాలుగు రేషన్ దుకాణాలకు సంబంధించిన స్మార్ట్ కార్డులను ఒకే ప్రాంతంలో పంపిణీ చేయడం వల్ల లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రగతి కాలనీ,మైలార్‌దేవ్‌పల్లి రేషన్ దుకాణాలకు సంబంధించిన కార్డులను ఒకచోట, బాబుల్‌రెడ్డినగర్,కాటేదాన్ ఆటోస్టాండ్ రేషన్ దుకాణాలకు సంబంధించిన కార్డులను మరోచోట పంపిణీ చేసి ఉంటే ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండేదని అన్నారు.ప్రస్తుతం నాలుగు రేషన్ దుకాణాలకు సంబంధించిన కార్డులను ఒకే చోట పంపిణీ చేయడంతో లబ్ధిదారులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సి వస్తోందని,కౌంటర్ వద్దకు చేరుకున్న తర్వాత సంబంధిత కార్డు మరో కేంద్రంలో పంపిణీ చేస్తున్నట్లు చెప్పడంతో మళ్లీ మరో క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.వృద్ధులు,మహిళలు,పిల్లలతో వచ్చే లబ్ధిదారులు ఇలాంటి పరిస్థితుల్లో మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రజలకు సమయం,శ్రమ వృథా కాకుండా రేషన్ దుకాణాల వారీగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు.రెండు రేషన్ దుకాణాలకు సంబంధించిన కార్డులను ఒక రేషన్ దుకాణం వద్ద,మిగతా రెండు రేషన్ దుకాణాలకు సంబంధించిన కార్డులను మరో రేషన్ దుకాణం వద్ద పంపిణీ చేస్తే లబ్ధిదారులకు సౌకర్యవంతంగా ఉంటుందని సూచించారు.కార్డుల పంపిణీ ప్రక్రియను ప్రజలకు ముందుగానే స్పష్టంగా తెలియజేయడంతో పాటు,సంబంధిత రేషన్ దుకాణాల వివరాలను ప్రదర్శించాలని కోరారు.కార్డుల కోసం వచ్చే లబ్ధిదారులకు ఎలాంటి అయోమయం లేకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు ,వివిధ పార్టీల నాయకులు వెంకటరమణ గుప్తా,భాస్కర్ నేత,ఎస్. అశోక్‌కుమార్,మల్లేష్ నేత,సింహాద్రి, సురేష్,సునీల్, రామకృష్ణ,నవీన్, సంతు,పవన్,శ్రీకాంత్‌రెడ్డి,శ్రీను,కురుమప్ప, బాలరాజ్‌యాదవ్,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సేవలు అభినందనీయం:

అంగన్‌వాడీ సభ్యులకు ఘన సన్మానం..

రాజేంద్రనగర్‌లో బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆత్మీయ మిలన్ కార్యక్రమం..



**రాజేంద్రనగర్,అక్టోబర్6(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు అన్నపురెడ్డి స్వర్ణలత భీమారెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ మిలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.పీరంచెరు, హిమాయత్‌సాగం ,హైదర్‌షాకోట్,గంధంగూడ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు,గర్భిణులు,బాలింతలకు అందుతున్న సేవల్లో అంగన్‌వాడీ సభ్యుల పాత్ర ఎంతో కీలకమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.ప్రజలకు,చిన్నారులకు సేవలందిస్తూ నిరంతరం కృషి చేస్తున్న అంగన్‌వాడీ సభ్యులను గుర్తించి సత్కరించడం అభినందనీయమని అన్నారు.సెప్టెంబర్ 25నుంచి అక్టోబర్ 7వరకు ప్రధాని మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళలు,చిన్నారుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను సన్మానించడం గర్వకారణమన్నారు. దేశ సేవ,భద్రత కోసం ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న కృషిని నాయకులు కొనియా డారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజగోపాల్, బీజేపీ రాష్ట్ర నాయకులు తోకల శ్రీనివాస్‌రెడ్డి,రంగారెడ్డి జిల్లా నాయకులు నీరు శేఖర్,ముదిరాజ్ మల్లారెడ్డి,మహేష్,నరేష్,వీరుడు పవన్, సాయి, వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.మహిళా నాయకురాలు సరితారెడ్డి, వినయ వాక్‌తో పాటు బీజేపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. మహిళలు,చిన్నారుల సంక్షేమం కోసం అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న సేవలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి లడ్డు కైవసం చేసుకున్న నటరాజ్ గౌడ్



**శివంపేట,అక్టోబర్06(సూర్యరేఖ)**మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రంలోని కింగ్స్ యూత్ పిఎంజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డును వి6 రిపోర్టర్ నటరాజ్ గౌడ్ ఐదవ సారి కైవసం చేసుకున్నారు.ప్రతి సంవత్సరం గణేశునికి ప్రత్యేక పూజలు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి గణపతి లడ్డును తీసుకోవడం అదృష్టమని అన్నారు.నాలుగుసార్లు గౌడ సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశుని వద్ద లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈసారి కింగ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన లడ్డూను కైవసం చేసుకున్నారు.గణపతి లడ్డును కైవసం చేసుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.గణేష్ ని లడ్డును ప్రతి సంవత్సరం కైవసం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు త్రినేష్ గౌడ్, మధు,కింగ్స్ యూత్ సభ్యులు అజయ్,మల్లేష్, అంజి,శ్రీచేరాన్,భారత్,రాకేష్,మాలికార్జున్,విక్రమ్, నితిన్, మగ్దము, మగ్గం పాల్గొన్నారు.

## దసరా నాటికి రెండు పడకగదుల ఇండ్ల అప్పగింతకు చర్యలు..

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య



**మందమర్రి,అక్టోబర్06(సూర్యరేఖ)** జిల్లాలోని రెండు పడక గదుల ఇండ్ల సముదాయాలను ఈ దసరా నాటికి లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, క్యాతన్‌పల్లి,మందమర్రి మున్సిపాలిటీల పరిధిలోని రెండు పడక గదుల ఇండ్ల గృహ సముదాయాలను గృహ నిర్మాణశాఖ పి.డి.,డి.ఈ., ఎ.ఈ.లతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించి గృహ సముదాయాలలో పెండింగ్ పనులు,త్రాగునీరు, విద్యుత్,డ్రైనేజీ,పారిశు ధ్యం తదితర మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...దసరా నాటికి రెండు పడక గదుల ఇండ్లను లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి, లబ్ధిదారులకు గృహాల అప్పగింతకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.దసరా నాటికి గృహ సముదాయాలను లబ్ధిదారులకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్, తహసిల్దార్,క్యాతన్‌పల్లిలో మున్సిపల్ కమిషనర్,డిప్యూటీ తహసీల్దార్,మందమర్రిలో మున్సిపల్ కమిషనం ,రెవెన్యూ,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణను నిలిపివేసి,కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్‌ను బర్తరఫ్ చేయాలి..



**రాజేంద్రనగర్,అక్టోబర్06(సూర్యరేఖ)** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిలిపివేయాలని,కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్‌కుమార్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట సీపీఐ,సీపీఎం,కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జె.ఆనంద్‌గౌడ్,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు కన్యగారి లక్ష్మి,సీపీఐ రాజేంద్రనగర్ మండల సహాయ కార్యదర్శి జె.విజయానంద్‌గౌడ్, రాజేంద్రనగర్ మండల కార్యాలయ కార్యదర్శి జి.సత్యం,రాజేంద్రనగర్ మండల బీసీ అధ్యక్షులు జె.సదానంద్‌గౌడ్,కాటేదాన్ కార్యదర్శి శ్రీరామ్,మండల నాయకులు మధు,శ్రీనివాస్,జంగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిలిపివేయాలని నాయకులు డిమాండ్ చేశారు.ఓటర్ల జాబితా సవరణ పేరుతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.కేంద్ర ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరుపై వారు నిరసన వ్యక్తం చేశారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# ప్రజాసౌలభ్యం కోసమే స్మార్ట్ రేషన్ కార్డులు..





**బాబుల్‌రెడ్డినగర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..**

**మాజీ జీహెచ్ఎంసీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్**

**రాజేంద్రనగర్,అక్టోబర్06(సూర్యరేఖ)** ప్రజాసౌలభ్యం కోసమే స్మార్ట్ రేషన్‌కార్డులను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని మాజీ జీహెచ్ఎంసీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాలశాఖ ఇన్‌స్పెక్టర్ మహేష్,మాజీ జీహెచ్ఎంసీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్,రేషన్ డీలర్ సద్గుణ కాళిదాస్,ఏటీ నాగరాజు, సురేష్,పవన్,దుర్గాప్రసాద్,సందీప్,శ్రీకాంత్‌రెడ్డి,ఎం.శ్రీనివాస్,జగ్గు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.అనంతరం మాజీ జీహెచ్ఎంసీ వార్డు సభ్యులు సోమ శ్రీనివాస్ మాట్లాడుతూ...ఆధునిక టెక్నాలజీ ద్వారా కూటమి ప్రభుత్వం పారదర్శకంగా ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేయటమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా అందించే సంక్షేమ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు.నూతనంగా మంజూరైన క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులతో ప్రజలకు మరింత మేలు చేకూరనుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌరసరఫరాల సేవలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరువ చేయడంలో రేషన్ కార్డులు కీలకంగా ఉంటాయని అధికారులు తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సోమ శ్రీనివాస్ సూచించారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారుల వివరాలను మరింత సులభంగా గుర్తించే అవకాశం ఉంటుందని,ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు అర్హులైన కుటుంబాలకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.కార్డుల పంపిణీ సందర్భంగా లబ్ధిదారులతో అధికారులు మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. రేషన్ కార్డులకు సంబంధించిన వివరాల్లో ఏవైనా మార్పులు, చేర్పులు అవసరమైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు.ప్రజలకు అవసరమైన పౌరసరఫరాల సేవలు సకాలంలో అందేలా అధికారులు,రేషన్ డీలర్లు సమన్వయంతో పనిచేయాలని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో బాబుల్‌రెడ్డినగర్‌లోని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలను నీరుగారిస్తే తీవ్రంగా స్పందిస్తాం..

**పద్మారావుగౌడ్**







**సికింద్రాబాద్,అక్టోబర్06(సూర్యరేఖ)** గత ప్రభుత్వం నిరుపేదలకు వరంగా నిలిచేలా కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిందని ,ప్రస్తుత ప్రభుత్వం వాటిని నీరుగార్చే ప్రయత్నం చేస్తే తీవ్రంగా స్పందిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు,మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావుగౌడ్ అన్నారు.సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను మంగళవారం సీతాఫలమండీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మారావుగౌడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద,మధ్యతరగతి కుటుంబాలకు పెళ్లిళ్లు భారంగా మారిన సమయంలో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మీ,షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలిచిందన్నారు.ప్రజలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని,చెక్కుల మంజూరులో జాప్యం లేకుండా చూడాలని ఆయన సూచించారు.సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలు, అవసరాల కోసం సీతాఫలమండీలోని తన క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించాలని పద్మారావుగౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు సామల హేమ,కంది శైలజ,లింగాని ప్రసన్నలక్ష్మీ, రాసూరి సునీత,తదితరులు,అధికారులు పాల్గొన్నారు.

## కుల వివక్ష అంతమే కేవీపీఎస్ లక్ష్యం..

**ఆత్మగౌరవం,సమానత్వం,కుల నిర్మూలన కోసం పోరాటం..**

**కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**

**అబ్బాయిపాలెంలో ఘనంగా 29వ ఆవిర్భావ వేడుకలు..**



**మరిపెడ,అక్టోబర్06(సూర్యరేఖ)**కుల వివక్ష అంతమే లక్ష్యంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్)సామాజిక ఉద్యమాలు నిర్వహిస్తోందని జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య అన్నారు. మంగళవారం మండలంలోని అబ్బాయిపాలెంలో కేవీపీఎస్ 29వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లచ్చయ్య జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ.. కులవివక్ష, అంటరానితనం, అవమానాలు, సామాజిక బహిష్కరణలు ఇప్పటికీ కొనసాగడం బాధాకరమన్నారు.పల్లెల్లో ప్రత్యక్షంగా,పట్టణాల్లో పరోక్షంగా వివక్ష రూపాలు కొనసాగుతున్నాయని తెలిపారు.1998అక్టోబర్ 2న ఆత్మగౌరవం,సమానత్వం,కుల నిర్మూలన లక్ష్యాలతో కేవీపీఎస్ ఆవిర్భవించిందని,28ఏళ్ల పోరాట ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 29వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు.పూలే,అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.కుల వివక్ష నిర్మూలన కోసం రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నందిపాటి వెంకన్న,కేవీపీఎస్ నాయకులు జిన్నా రామ్,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు జె.రాములు,ఉపేందర్,రవి,బాలకృష్ణ,బొల్లం అనిల్,జామ్మూర్తి, యాకయ్య, నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటిపై సర్కారు స్పష్టత ఇవ్వాల..






**సీఐటీయూ నేతల డిమాండ్**

**మందమర్రి,అక్టోబర్06(సూర్యరేఖ)** సింగరేణి కార్మికుల సొంతింటి కలపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు.దసరాలోపు ప్రభుత్వం స్పందించకపోతే ఆమరణ నిరాహార దీక్షతో సహా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మంగళవారం కాసిపేట--2గనిపై బాసబోయిన కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కాసిపేట--2పిట్ సెక్రటరీ బుద్దె సురేష్ ఆధ్వర్యంలో వినయ్,ఎం.కుమార్ సీఐటీయూలో చేరారు.వారికి నాయకులు కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ...విద్యుత్ సంస్థల నుంచి సింగరేణికి రావాల్సిన బకాయిలను వసూలు చేసేందుకు అన్ని కార్మిక సంఘాలను కలుపుకుని ఉద్యమిస్తామని తెలిపారు.పీఎల్ఆర్ బోనస్‌పై స్పందిస్తున్న కేంద్ర బొగ్గుశాఖ మంత్రి కిషన్‌రెడ్డి 12వ వేతన ఒప్పంద కమిటీ ఏర్పాటుపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. కార్మిక నియామకాల నోటిఫికేషన్‌తోపాటే సిలబస్, పరీక్ష తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.మెడికల్ బోర్డులో మైనింగ్ సిబ్బందికి జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు కేటాయించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని,సూటబుల్ జాబ్ సర్క్యులర్‌ను పునరుద్ధరించి తగిన ఉద్యోగాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్,ధనిశెట్టి సురేష్,నామాని సురేష్,విద్యాసాగర్,శరణ్,హరీష్, హనుమంతు ,శ్రావణ్‌కుమార్, నాగరాజు, రాజకుమార్,ధరన్, అనిల్‌కుమార్ ,నవీన్,సూరజ్, యశ్వంత్,సుందర్,నర్సయ్య,రమేష్,శివ,బాలాజీ, సంపత్, అరుణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో సిగరేట్లు త్రాగుతూ న్యుసెన్స్ చేస్తున్న ఇద్దరికి 4రోజుల జైలు శిక్ష..



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్06(సూర్యరేఖ)** కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతూ,బహిరంగ ప్రదేశాలలో సిగరేట్లు త్రాగుతూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తూ ,న్యుసెన్స్ చేస్తు అల్లరి సృష్టిస్తున్న ఇద్దరు వ్యక్తులకు న్యాయస్థానం 4రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చిందని హైదరాబాద్ సిటీ,గోల్కొండ జోన్,కుల్సుంపురా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎ.రాములు పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేసు వివరాలు వెల్లడిస్తూ...కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమానాస్పదంగా సంచరిస్తూ,బహిరంగ ప్రదేశాలలో సిగరేట్లు త్రాగుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న ఏ1యు.సాయికిరణ్ (24)వృత్తి,ప్రైవేట్ ఉద్యోగి,నివాసం దుర్గానగర్,ఏ2ఎన్.నవీన్(26)వృత్తి ప్రైవేట్ ఉద్యోగి,నివాసం వనస్థలిపురం. ఇద్దరు వ్యక్తులపై కుల్సుంపురా సబ్-ఇన్స్పెక్టర్ కే.శ్వేత కేసు నమోదు చేసి న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు.హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ వద్దగల మనోరంజన్ కాంప్లెక్స్‌లోని 4వ స్పెషల్ జుడీషియల్ మేజిస్ట్రేట్ పి.సావిత్రిదేవి ముందు ప్రవేశ పెట్టగా కేసు విచారించి 4రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.ఈ సందర్భంగా ఎస్.ఐ.కే.శ్వేత మాట్లాడుతూ...శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, బహిరంగ ప్రదేశాలలో సిగరేట్లు త్రాగుతూ ఇతరులకు ఇబ్బంది కలిగిస్తూ,వీధుల్లో అనుమానాస్పదంగా తిరుగుతూ న్యుసెన్స్ చేసే వారిపై చట్టపరంగా తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ఘనంగా జియాగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ బోహిని దర్శన్ జన్మదిన వేడుకలు..

**త్రికరశుద్ధిగా డివిజన్ అభివృద్ధికి కట్టుబడి ఉన్న..**

**బోహిని దర్శన్**



**నాంపల్లి,హైద్రాబాద్, అక్టోబర్06 (సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం జియగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ బోహిని దర్శన్ జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు, అభిమానుల మధ్యలో ఘనంగా జరిగాయి.బీజేపీ సీనియర్ నాయకులు మధిర సత్యనారాయణ,టీడీపీ నాయకులు కాలేరు నర్సింగ్ రావుల బృందం మాజీ కార్పొరేటర్ బోహిని దర్శన్ ను శాలువా కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి,కేక్ కట్ చేయించి మిఠాయిలు తినిపించారు.ఈ సందర్భంగా బోహిని దర్శన్ మాట్లాడుతూ..పార్టీ నాయకులకు,అభిమానులకు,డివిజన్ ప్రజలకు విధేయుడనై ఎల్లవేళల్లో అందుబాటులో వుంటూ వారి సమస్యలు పరిష్కరిస్తూ విధేయుడనై ఉంటానన్నారు. జియగూడ డివిజన్ అభివృద్ధికి త్రికరశుద్ధిగా కట్టుబడి ఉన్నానని బోహిని దర్శన్ అన్నారు.

## కుషాయిగూడలో సీసీ కెమెరాలపై అవగాహన సమావేశం..

**నేరాల నియంత్రణలో కీలకపాత్ర: పోలీసులు**



**కుషాయిగూడ,అక్టోబర్06 (సూర్యరేఖ)** సీసీ కెమెరాల ప్రాముఖ్యత,వాటి నిర్వహణపై కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వివిధ కాలనీల అధ్యక్షులు,ఓయో హోటళ్ల యజమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ...ప్రతి కాలనీలో ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు,అవి నిరంతరం పనిచేసేలా ఎప్పటికప్పుడు నిర్వహణ చేపట్టాలని సూచించారు.సీసీ కెమెరాల ద్వారా నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్తులను గుర్తించడం,నేరాలకు సంబంధించిన ఆధారాలను సేకరించడం సులభతరం అవుతుందని వివరించారు. అలాగే కాలనీలు,హోటళ్లు,వాణిజ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రజల భద్రతను మరింత మెరుగుపరచడంలో దోహదపడుతుందని పోలీసులు తెలిపారు. కెమెరాలు పనిచేయని పరిస్థితుల్లో వెంటనే మరమ్మతులు చేయించి,రికార్డింగ్ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## తండ్రి మరణం..కుమార్తెకు తీవ్ర అనారోగ్య

అంజలి కుటుంబానికి ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ అండ



**మందమర్రి,అక్టోబర్06(సూర్యరేఖ)**తండ్రి మరణంతో విషాదంలో మునిగిన ఆ కుటుంబానికి కుమార్తె తీవ్ర అనారోగ్యానికి గురికావడం మరో పిడుగుపాటుగా మారింది. మందమర్రి మండలం మామిడిగట్టు గ్రామానికి చెందిన బండారి అంజలి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మంచిర్యాలలోని ఓప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.శరీరంలో ప్లేట్‌లెట్ల సంఖ్య గణనీయంగా పడిపోవడంతో రెండు రోజులుగా వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది.అంజలి తండ్రి బండారి రవి సెప్టెంబర్ 10న గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. తండ్రిని కోల్పోయిన బాధ నుంచి కుటుంబం కోలుకోకముందే అంజలి అనారోగ్యానికి గురికావడంతో వారి పరిస్థితి మరింత దయనీయంగా మారింది.పేదరికంతో వైద్య ఖర్చులు భరించలేని స్థితిలో కుటుంబ సభ్యులు ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్‌ను ఆశ్రయించారు.విషయం తెలుసుకున్న ట్రస్ట్ ప్రతినిధులు వెంటనే స్పందించి ఆసుపత్రికి చేరుకున్నారు.అంజలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆపదలో ఉన్న కుటుంబానికి తమ వంతు అండగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు సుంకరి మల్లేష్,గౌరవ అధ్యక్షుడు సంపత్,సభ్యులు అల్లం కుమార్,భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాలలో డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



**ఖమ్మం,అక్టోబర్06(సూర్యరేఖ)** కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామపంచాయతీలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి,జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు సెంటర్ ను జిల్లా సహకారశాఖ మార్కెటింగ్ ద్వారా అక్టోబర్ 5వ తేదీన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు,గ్రామ కాంగ్రెస్ నాయకులు ,రైతులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిబండి సంజయ్ క్షమాపణచెప్పాలి...

దేశబోయిన రఘు




**కామారెడ్డి,అక్టోబర్06(సూర్యరేఖ)** కేంద్రమంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షులు డాక్టర్ దేశబోయిన రఘు డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రవిప్రసాద్ గంగపుత్ర మాట్లాడారు.పాక రవి ప్రసాద్ గంగపుత్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం బీసీ కులాలు 138 అందులో బీసీ.ఎ-51కులాలు,బీసీ.బి -27కులాలు, బీసీ.సి-01కులాలు,బీసీ.డి -45కులాలు, బీసీ.ఈ-14 కులాలు,ఇన్ని గులాల గురించి మాట్లాడకుండా ఒక ముదిరాజ్ కులాన్ని బీసీ డీ నుండి బీసీ ఏకు తీసుకురావాలని చెప్పడం సరైనది కాదు సంజయ్,గంగపుత్రలు ఆర్థికంగా మరియు రాజకీయంగా బలమైన నాయకుడు లేరని,మీరు భావించకూడదు.గంగపుత్ర జాతిలో ఇప్పటికి కూడా రెక్కాడితే గాని డొక్కాడని గంగపుత్రులు ఇప్పటి కూడా చేపల వృత్తిని నమ్ముకొని జీవనాన్ని కొనసాగిస్తున్నారు.వాజ్పేయి ప్రధానిగా ఉన్నప్పుడు ఒక్క ఓటుతో ఓడిపోయినప్పుడు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాట ఇవ్వడం జరిగినది.నేను రెండోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత గంగపుత్రులను బీసీ ఏ నుండి ఎస్టిల కలుపుతమని చెప్పారని,కానీ ఇప్పటివరకు కూడా అది అమలుపరచలేదు.ఈ విషయాన్ని కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ తెలుసుకోవాలని కోరారు.బీసీ ఏలో ఉన్న 51కులాలను అన్యాయం చేయకూడదని,గంటపదంగా హెచ్చరిస్తున్నామన్నారు. ఈ సమావేశములో అక్కపెల్లి,ఉదయకిరణ్ ,అడ్వకేట్ భూపతి,సదానంద తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సుప్రియ తల్లిదండ్రులకు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ పరామర్శ..

కేటీఆర్‌తో కుటుంబ సభ్యులను ఫోన్‌లో మాట్లాడించిన సత్యవతిరాథోడ్..

సుప్రియ కుటుంబానికి అండగా ఉంటాం..



**మరిపెడ,అక్టోబర్06(సూర్యరేఖ)** అమెరికాలోని మిస్సోరి రాష్ట్రం సెయింట్ లూయిస్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరిపెడ మండల కేంద్రానికి చెందిన దారం సుప్రియ మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మంగళవారం పరామర్శించారు.ఖమ్మంలో నివాసం ఉంటున్న సుప్రియ తల్లిదండ్రులు శ్రీనివాస్,జ్యోతిలను కలిసి ఓదార్చారు .కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో సుప్రియ కుటుంబ సభ్యులను ఫోన్‌లో మాట్లాడించారు.సుప్రియ భౌతికకాయాన్ని వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని,కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.సుప్రియ మృతి పట్ల కేటీఆర్,సత్యవతిరాథోడ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని సత్యవతిరాథోడ్ భరోసా ఇచ్చారు.మాజీ మంత్రి వెంట కొంపల్లి శ్రీనివాస్‌రెడ్డి,కొంపల్లి వేణుగోపాల్‌రెడ్డి, బోడ శ్రీనునాయక్,మన్యు ప్యాట్నీ,కౌసల్యాదేవిపల్లి సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## కార్పొరేషన్ కమిషనర్ సృజనను కలిసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

డివిజన్ అభివృద్ధి పనులు,అసంపూర్తి సమస్యలపై చర్చ

**శేరిలింగంపల్లి,అక్టోబర్6(సూర్యరేఖ):** శేరిలింగంపల్లి డివిజన్‌లో అసంపూర్తిగా ఉన్న సమస్యలు,చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించేందుకు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సృజన ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డివిజన్‌లోని పలు



ప్రధాన సమస్యలు,అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు.తారానగర్ ప్రధాన రహదారి విస్తరణలో చిరు వ్యాపారస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రహదారి వెడల్పును 100 అడుగుల నుంచి 80 అడుగులకు కుదించినందుకు కమిషనర్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గుల్మోహర్ పార్క్ నుంచి విద్యానికేతన్ మోడల్ స్కూల్ వరకు నూతనంగా చేపట్టనున్న వంతెన నిర్మాణ పనుల్లో రహదారి వెడల్పును 120 అడుగుల నుంచి 100 అడుగులకు కుదించాలని కమిషనర్‌ను కోరారు.ఈ విజ్ఞప్తిపై కమిషనర్ సృజన సానుకూలంగా స్పందించి,సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు.డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.అనంతరం శేరిలింగంపల్లి ప్రైవేట్ పాఠశాలల సంఘం అధ్యక్షులు ఏ.ఆర్.పవన్‌కుమార్‌తో పాటు సంఘం సభ్యులు ఈ నెల 10న నిర్వహించనున్న బతుకమ్మ కార్యక్రమానికి కమిషనర్ సృజనను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సమక్షంలో ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణి వారోత్సవాల్లో బర్డ్ వాక్..

15రకాల పక్షుల గుర్తింపు..ప్రకృతి అందాల వీక్షణ

పక్షుల సంరక్షణపై అవగాహన కల్పించిన అటవీ అధికారులు

**చెన్నూర్,అక్టోబర్06 (సూర్యరేఖ)**వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా చెన్నూర్ రేంజ్ పరిధిలోని బురుగుపల్లి సెక్షన్,బురుగుపల్లి బీట్‌లో మంగళవారం బర్డ్ వాక్ నిర్వహించారు.గొల్లవాగు వద్ద చేపట్టిన ఈ



కార్యక్రమంలో అటవీ సిబ్బంది, చెన్నూర్ వాకర్స్ బ్యాచ్,భీమారం గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుమారు 15రకాల పక్షులను గుర్తించారు.పక్షుల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర,వాటి సంరక్షణ ఆవశ్యకతపై అటవీ అధికారులు అవగాహన కల్పించారు.గొల్లవాగు పరిసరాల్లో కనిపించిన వివిధ రకాల పక్షులు,ప్రకృతి అందాలు కార్యక్రమంలో పాల్గొన్న వారిని ఆకట్టుకున్నాయి.గుర్తించిన పక్షుల్లో బుల్‌బుల్, పైడ్ లకుముకి,చిన్న లకుముకి,తెల్లగొంతు లకుముకి, చిన్న కొంగ,పశువుల కొంగ,పాలపిట్ట ,తిట్టువు పిట్ట, నవ్వు పావురం,తేనెటీగ పిట్ట,బురుజు పిట్ట,అడవి పిట్ట,రామచిలుక,విజిల్ బాతులు,పెద్ద కొంగ ఉన్నాయి. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ చంద్రమౌళి, డీవైఆర్ఓ ప్రభాకర్,డీవైఆర్ఓ విజయలక్ష్మి, ఎఫ్ఎస్ఓ రాజేష్,ఎఫ్ఎస్ఓ కిరణ్మయి,ఎఫ్‌బీఓ జ్యోతి,ఎఫ్‌బీఓ సంధ్య,ఎఫ్‌బీఓ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భీమారంలో ఘనంగా పోషణ్ మాసం..



**చెన్నూర్,అక్టోబర్06(సూర్యరేఖ)** భీమారం మండలంలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ్ మాసం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.సెక్టార్ సూపర్వైజర్ సుప్రిత, అంగన్‌వాడీ టీచర్ల సమన్వయంతో జరిగిన కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు,తల్లులు, చిన్నారులకు పోషకాహారం,ఆరోగ్యం,పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.వివిధ రకాల పౌష్టికాహార పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేసి చిరుధాన్యాలు, పప్పులు,ఆకుకూరలు,కూరగాయలు,పాలు,గుడ్ల ప్రాధాన్యతను వివరించారు.చిన్నారులకు అక్షరాభ్యాసం,అన్నప్రాశన కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ మాట్లాడుతూ...బాలల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పోషకాహారం ఎంతో ముఖ్యమన్నారు. గర్భిణీలు,బాలింతలు,చిన్నారులకు సమతుల ఆహారం అందేలా కుటుంబ సభ్యులు శ్రద్ధ వహించాలని సూచించారు.సీడీపీఓ సంకీర్తన,డీటీ అంజమ్మ మాట్లాడుతూ...తల్లి,శిశువు ఆరోగ్యంపై గర్భధారణ దశ నుంచే ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు.సెక్టార్ సూపర్వైజర్ సుప్రిత మాట్లాడుతూ...శిశువు జీవితంలోని తొలి1000 రోజులు అత్యంత కీలకమని,ఈ దశలో పోషకాహారం, ఆరోగ్యం,పరిశుభ్రతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొడేటి రవి,ప్రధాన కార్యదర్శిజె. సంపత్,పోషణ్ అభియాన్ డీసీ రజిత,కాంగ్రెస్ నాయకులు,అంగన్‌వాడీ టీచర్లు,సహాయకులు, తల్లిదండ్రులు, గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు పాల్గొన్నారు.

## సారు రైతుల గోడు చూడు.

వ్యవసాయ రైతు పెద్దింటి లక్ష్మణ్ ఆవేదన..





**అందోల్ ప్రతినిధి,అక్టోబర్06(సూర్యరేఖ)** అందోల్ మండలం రోళ్ళపాడు గ్రామంలో వరి పొలాలకు కరెంటు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతు పెద్దింటి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తపరిచారు. చేతికొచ్చిన పంట కళ్ళముందే పాడైతుందని, అప్పులు చేసి వరి పంటకు మసాలాలు పోశం..కానీ మసాలాలు పోసిన తర్వాత వరి పంటకు తడి పెడదామంటే టైంకి కరెంటు రాక పంట వెండి పోతుంది.పంటకు సరి పడే కరెంటు లేక పొలం ఎండిపోయింది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు24 గంటలు కరెంటు ఇస్త అన్న మాట తప్పి వ్యవసాయ రైతుల పొట్ట కొడుతున్నాడని పెద్దింటి లక్ష్మణ్ ఆయన ఆవేదన వ్యక్తపరిచారు.ఇప్పటికైనా ఉన్న పంటను కనులారా చూసుకుంటాం..వ్యవసాయ పంటకు సరిపడు కరెంటు ఇచ్చి మమ్మల్ని ఆదుకోవాలని రైతు పెద్దింటి లక్ష్మణ్ తెలిపారు.

## కల్లూరు సబ్ స్టేషన్ లో జరిగిన సమీక్ష సమావేశంలో గందరగోళం..

విద్యుత్ శాఖలో ప్రైవేట్ సిబ్బంది ఇష్టారాజ్యం..

రైతుల వద్ద లంచం తీసుకున్న సిబ్బంది గైరాజర్..

**ఖమ్మం,అక్టోబర్06(సూర్యరేఖ)** కల్లూరు సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగిన వినియోగదారుల సమీక్ష పరిష్కార వేదికలో



ఎల్లువెత్తిన నిజాలు,సబ్ డివిజన్ పరిధిలో వ్యవసాయ రైతులకు,గొట్టపు బావుల మోటార్ పంపుసెట్ల గురించి,రైతుల గోస విన్న సమీక్ష సమావేశ అధికారులు బిత్తర పోయే సన్నివేశాలను సత్తుపల్లి డివిజన్ పరిధిలో జరిగింద.డివిజన్ పరిధిలో విద్యుత్ అధికారుల కారణంగా రెండు ఎకరాల బొప్పాయి తోట నీరు లేక ఎండిపోతే నిర్లక్ష్యం వహించిన విద్యుత్ అధికారుల సమాధానం మూగ పోయింది.500 ఇస్తే సర్వీస్ వైరు కడతాం, అన్న లైన్ మాన్లు,సమావేశానికి రాకుండా డుమ్మా కొట్టారు.ఉన్నతాధికారులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారో తెలియాల్సి ఉంది,విద్యుత్ శాఖలో ప్రైవేట్ సెక్టార్ లో ఉన్న సిబ్బందిని ఒక లైన్ మాన్,మరియు విద్యుత్ ఏఈ,ఆధీనంలో ఉంచుకొని గ్రామంలో ఏ సమస్య వచ్చినా,ప్రైవేట్ సిబ్బందితో డబ్బులు వసూలు చేస్తున్నారని,యజ్ఞ నారాయణపురం, ఉపసర్పంచ్ రాయి సూర్యనారాయణ,సమీక్ష సమావేశంలో తెలియజేయడం జరిగింది.గోడ దూకి పోయి డోర్ లాక్ అని రీడింగ్ తీసిన సిబ్బంది,కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి సబ్ స్టేషన్ లో కరెంటు ఉండే టైం కన్నా లేని టైమే ఎక్కువ ఉంటుందని, దీనిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని సామాన్యత గ్రామ ప్రజలు తెలియజేశారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే విద్యకు పెద్దపీట..

పేద విద్యార్థులకు సకల సౌకర్యాలతో వసతి గృహాలు..
విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి..
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం..
గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి..
ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్..
గిరిజనబాలుర ఆశ్రమ పాఠశాలలో అదనపు వసతి గృహనిర్మాణానికి శంకుస్థాపన..





**మరిపెడ,అక్టోబర్06(సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రభుత్వంలోనే విద్యకు పెద్దపీట వేసిందని,గడచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.మంగళవారం ఆయన మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని ఎస్టీ వసతి గృహంలో పీఎం డీఏ జేయూజీఏ నిధులు రూ.1.50కోట్లతో నిర్మిస్తున్న అదనపు వసతి గృహనిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం వసతి గృహంలోని విద్యార్థులకు కాస్మొటిక్ కిట్,దుప్పట్లు,ఏకరూపదుస్తులు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి,భోజనం,ఇతర మౌలిక సదుపాయాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన సూచించారు.విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థకు తగిన ప్రాధాన్యం దక్కలేదని రాంచంద్రునాయక్ విమర్శించారు.అనంతరం మరిపెడ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశానికి హాజరైయ్యారు.గ్రామాల అభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యంకాదని ,ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలు సమన్వయంతో పనిచేసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు .విద్య,వైద్యం,రహదారులు,తాగునీరు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.ఆయా కార్యక్రమాల్లో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,పెండ్లి రఘువీరారెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి,వైస్ చైర్మెన్ కాలం సునీతా రవీందర్ రెడ్డి,మండల అధ్యక్షుడు గుగులోత్ రవి నాయక్,పట్టణ అధ్యక్షుడు పానుగోత్ రాంలాల్,కౌన్సిలర్లు పానుగోత్ రాములు,మెరుగు రాము, జాటోతు సురేష్,గుగులోత్ నీలా లచ్చిరాం,లూనావత్ జియో రమేష్,ఇస్లావత్ తిరుపతి,కాంతమ్మ కరణ్ సింగ్,కో ఆప్షన్లు గుండగాని వెంకన్న,అజీజ్,మాజీ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్,కాంట్రాక్టర్లు నల్లు శ్రీకాంత్ రెడ్డి,కుడితి నర్సింహా రెడ్డి,సర్పంచ్ లు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ నర్సింగ్ కళాశాలలో ఉద్యోగాలు ఎవరికి?

స్థానికులకా..బయటి ప్రాంతాల వారికా?

**అందోల్ ప్రతినిధి,అక్టోబర్6(సూర్యరేఖ):** అందోల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న నేపథ్యంలో కళాశాలలో ఏర్పడే ఉద్యోగ అవకాశాలు స్థానికులకు దక్కుతాయా..లేక ఇతర ప్రాంతాల వారికి కేటాయిస్తారా అనే చర్చ అందోల్ గ్రామ ప్రజల్లో మొదలైనట్లు తెలుస్తోంది.అందోల్ గ్రామంలో ఇప్పటికే పలు విద్యాసంస్థలు ఉన్నప్పటికీ వాటిలో స్థానికులకు తగిన స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభించడం లేదని కొందరు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యాసంస్థలు తమ ప్రాంతంలో ఏర్పాటవుతున్నప్పటికీ ఉద్యోగాలు మాత్రం ఇతర ప్రాంతాలకు చెందిన వారికి దక్కుతున్నాయనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందోల్ గ్రామ ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో పలువురు కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారని,ఆ హామీలను నమ్మి పార్టీకి మద్దతుగా నిలిచామని కొందరు గ్రామస్థులు పేర్కొంటున్నారు.ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ తమకు ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో ఉద్యోగ అవకాశాలు లభించలేదని వారు చెబుతున్నారు.ఉద్యోగాల గురించి నాయకులను అడిగితే ప్రస్తుతం ఖాళీలు లేవని,ఖాళీలు ఏర్పడినప్పుడు సమాచారం అందిస్తామని సమాధానం ఇస్తున్నారని గ్రామస్థులు అంటున్నారు.ఈ నేపథ్యంలో త్వరలో ప్రారంభం కానున్న నర్సింగ్ కళాశాలలో ఏర్పడే ఉద్యోగాల్లో స్థానికులకు ప్రాధాన్యత లభిస్తుందా లేదా అనే సందేహం వారిలో నెలకొంది.కళాశాలలో బోధనా సిబ్బందితో పాటు పరిపాలన,భద్రత,పారిశుధ్యం,ఇతర సహాయక విభాగాల్లో ఏర్పడే అర్హతకు అనుగుణమైన ఉద్యోగ అవకాశాల్లో స్థానిక యువతకు అవకాశం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.స్థానికంగా విద్యాసంస్థలు ఏర్పడుతున్నా తమ ప్రాంత యువతకు ఉద్యోగాలు దక్కకపోతే వాటి వల్ల తమకు కలిగే ప్రయోజనం ఏమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా మంత్రి దామోదర్ రాజనర్సింహ చొరవ తీసుకుని నూతన నర్సింగ్ కళాశాలలో అర్హత కలిగిన అందోల్ గ్రామ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.స్థానికుల ఆశలు,అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత పాటించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.




## అమ్మవారి సన్నిధిలో గవర్నర్ ప్రెస్ సెక్రటరీ

ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు..

ఆలయ విశిష్టతను వివరించిన అధికారులు





**మెదక్ జిల్లా,అక్టోబర్06(సూర్యరేఖ)**ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీవన దుర్గామాత ఆలయంలో మంగళవారం ఆధ్యాత్మిక సందడి నెలకొంది.గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథం ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.ఆలయానికి చేరుకున్న గవర్నర్ ప్రెస్ సెక్రటరీ మామిండ్ల దశరథానికి ఆలయ ఈఓ మఠం వీరేశం, దేవస్థానం సిబ్బంది,ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పూజల అనంతరం అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఏడుపాయల వన దుర్గామాత ఆలయ విశిష్టత,చారిత్రక ప్రాశస్త్యం, ఆలయంలో నిర్వహించే పూజా కార్యక్రమాల గురించి దశరాథానికి వివరించారు.అనంతరం ఆయన ఆలయ పరిసరాలను పరిశీలించి,ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రామచందర్ రాజు,ఏపీఆర్ఓ బాబు రావు,ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అచ్చ శ్రీనివాస్‌కు ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ పరామర్శ..

శస్త్రచికిత్స అనంతరం ఆరోగ్య పరిస్థితిపై ఆరా..



**మరిపెడ,అక్టోబర్06(సూర్యరేఖ)** మరిపెడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన అచ్చ శ్రీనివాస్ ఇటీవల కాలు శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి,టౌన్ అధ్యక్షుడు పానుగోతు రాంలాల్,కౌన్సిలర్లు మెరుగు రాము,జాటోతు సురేష్,జియో రమేష్,కోఆప్షన్ సభ్యుడు గుండగాని వెంకన్న,జిల్లా యువజన ఉపాధ్యక్షుడు విజయ్,నాయకులు గంధసిరి భిక్షపతి,బోడ రవి,సయ్యద్ సర్వర్ పాషా,సుమంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

**ఆర్మావత్ సీత కుటుంబానికి పరామర్శ..**

మరిపెడ పట్టణానికి చెందిన ఆర్మావత్ సీత ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు,టౌన్ అధ్యక్షుడు పానుగోతు రాంలాల్,కౌన్సిలర్లు జాటోతు సురేష్,జియో రమేష్,గంట్ల గౌతమ్‌రెడ్డి, నాయకులు గంధసిరి భిక్షపతి,గుండగాని వేణు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నేత రహీమ్ పాషా(లల్లు)సోదరుని కుమార్తె వివాహం ..



**సికింద్రాబాద్,అక్టోబర్06(సూర్యరేఖ)**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రహీమ్ పాషా (లల్లు)సోదరులు షేక్ మహమ్మద్ హైమెద్ పాషా కుమార్తె నాజియా ఫాతిమా మరియు మహమ్మద్ ఖలీమ్,ల వివాహం హెరిటేజ్ ఫంక్షన్ హాల్, ముషీరాబాద్ లో ఘనంగా జరిగింది.ఈ శుభకార్యానికి ముఖ్యఅతిథులుగా సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే,మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ టి. పద్మారావుగౌడ్,యూత్ డైనమిక్ లీడర్లు టి.కిషోర్ గౌడ్,టి.రమేశ్వర్ గౌడ్ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేములవాడ మహాత్మాచారి, మాజీ కార్పొరేటర్ సామల హేమ , గరికపోగుల చంద్రశేఖర్,కుమార్,జంగీర్,సుందర్, పాక సాయి,బి.రాజేష్, బాలాజీ, అశ్విన్,బెన్నీ,అస్గర్, జియావుద్దీన్,నవీన్ గౌడ్,మద్రిపల్లి రవి,సద్దాం, వేములవాడ వంశీకృష్ణ,ఘౌస్ భాయ్,ఎండి రఫీక్ తదితర నాయకులు, కార్యకర్తలు,బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రెడ్డిపేట సొసైటీ గోదాం నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**కామారెడ్డి,అక్టోబర్6(సూర్యరేఖ):** రెడ్డిపేట గ్రామంలోని సొసైటీ గోదాం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెడికల్ నర్సింలు ఆధ్వర్యంలో డీసీసీ ఎస్టీ సెల్ చైర్మన్ రెడ్డినాయక్‌తో కలిసి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రెడ్డిపేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న సొసైటీ గోదాం పనుల పరిస్థితిని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.గోదాం నిర్మాణం పూర్తయితే గ్రామంలోని రైతులు,సొసైటీకి సంబంధించిన కార్యకలాపాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు.ఈ విషయంపై మహమ్మద్ అలీ షబ్బీర్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.సొసైటీ గోదాం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.పనులు ఆలస్యం కాకుండా అధికారులు వెంటనే స్పందించి నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం

## అందోల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల బాధ




## ప్లీజ్ సార్ బతుకులు ఎలా సార్



## అందోల్



పార్టీ మారిన వారికే పదవులా.. సీనియర్ కార్యకర్తల ఆవేదన

**అందోల్ ప్రతినిధి,అక్టోబర్6(సూర్యరేఖ):** అందోల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు,పదవులు దక్కడం లేదని పలువురు సీనియర్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.ఎన్నికల సమయంలో పార్టీ కోసం పనిచేసిన వారిని పక్కన పెట్టి,ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారికి పదవులు కట్టబెడుతున్నారనే అసంతృప్తి కార్యకర్తల్లో వ్యక్తమవుతున్నట్లు వారు పేర్కొంటున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం కార్యకర్తలు ఉదయం 6 గంటల నుంచి రాత్రి వరకు ఎలాంటి తేడా లేకుండా కష్టపడి పనిచేశామని,ఇంటింటికీ తిరిగి పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లామని పలువురు కార్యకర్తలు గుర్తుచేస్తున్నారు.పార్టీ పదేళ్లపాటు అధికారంలో లేకపోయిన సమయంలో కూడా పార్టీ జెండాను మోస్తూ కష్టపడ్డామని,అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు గుర్తింపు లభిస్తుందని ఆశించామని చెబుతున్నారు.ఎన్నికల సమయంలో కార్యకర్తల కష్టాన్ని గుర్తించి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారని,ప్రస్తుతం తమను పట్టించుకోవడం లేదనే భావన కొందరు సీనియర్ నాయకుల్లో వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది.మంత్రి దామోదర్ రాజనర్సింహ తమను ఒకసారి పిలిపించి కార్యకర్తల సమస్యలు,బాధలు ,ఇబ్బందులను తెలుసుకోవాలని వారు కోరుతున్నారు.కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు,అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్యకర్తలను పక్కన పెట్టకుండా వారి సేవలను గుర్తించాలని కోరుతున్నారు.అందోల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడంలో కార్యకర్తల కృషి కూడా కీలకమని,వారి శ్రమను పార్టీ నాయకత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని పలువురు కార్యకర్తలు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా మంత్రి దామోదర్ రాజనర్సింహ కార్యకర్తలతో సమావేశమై వారి అభిప్రాయాలను, బాధలను తెలుసుకుని తగిన పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

# మియాపూర్ డివిజన్‌లో ప్రతి కాలనీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

వన్ డే..వన్ వార్డ్ సమీక్షలో తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



**శేరిలింగంపల్లి,అక్టోబర్6(సూర్యరేఖ):** మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అధికారులను కోరారు.డీకే ఎన్‌క్లేవ్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన వన్ డే..వన్ వార్డ్ సమీక్షా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీ శ్రీనివాస్,సీఎంసీ పలు విభాగాల అధికారులు,కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి డివిజన్‌లోని సమస్యలు,చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమీక్షించారు.కాలనీల అభివృద్ధికి అధికారులు,ప్రజాప్రతినిధులు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం లభిస్తుందని శ్రీకాంత్ పేర్కొన్నారు.ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ,తాగునీటి సరఫరా,అంతర్గత రహదారుల అభివృద్ధి,వర్షపు నీటి పారుదల,పారిశుద్ధ్య నిర్వహణ,చెత్త సేకరణ,వీధి దీపాలు,పార్కుల అభివృద్ధి,ఇతర మౌలిక వసతుల కల్పన వంటి అంశాలపై సమావేశంలో చర్చించారు.ప్రజలు ప్రతిరోజూ ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,వాటికి శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.మియాపూర్ డివిజన్‌లో వేగంగా పెరుగుతున్న జనాభా,కొత్తగా అభివృద్ధి చెందుతున్న కాలనీలకు అనుగుణంగా మౌలిక వసతులను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ,తాగునీరు, రోడ్లు,వీధి దీపాలు,పారిశుద్ధ్యం వంటి ప్రాథమిక సదుపాయాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.వర్షాకాలంలో తలెత్తే నీటి నిల్వలు,డ్రైనేజీ సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.కాలనీవాసులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పుడు వాటిని నిర్లక్ష్యం చేయకుండా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా అధికారులు పనిచేయాలని శ్రీకాంత్ కోరారు.పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంపై అధికారులతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ సుష్మా,డీఈలు శ్రీదేవి,వాసిధర్,యూబీడీ మేనేజర్ సతీష్‌బాబు ,సంబంధిత అధికారులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కాలనీలో అభివృద్ధి పనుల పరిశీలన..

డ్రైనేజీ,సీసీ రోడ్ల పనులపై పరిశీలించిన వైస్ చైర్‌పర్సన్ సునీత రవీందర్‌రెడ్డి,అధికారులు





**మరిపెడ,అక్టోబర్06(సూర్యరేఖ)** మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు మైనార్టీ కాలనీలో డ్రైనేజీ,సీసీ రోడ్లలను మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాలం సునీత రవీందర్‌రెడ్డి,ఏఈ అనిత,టౌన్ ప్లానింగ్ అధికారి వెంకటరామన్న మంగళవారం పరిశీలించారు.కాలనీలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించడంతో పాటు సీసీ రోడ్ల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను పరిశీలించారు.కాలనీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులకు,కాంట్రాక్టర్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పానుగోతు రాంలాల్,మైనార్టీ జిల్లా నాయకులు అఫ్జల్,6వ వార్డు అధ్యక్షుడు బోడ రమేష్,ఉపాధ్యక్షుడు సయ్యద్ పాషా నబీ, బాలము,బోడ మోతీలాల్,వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకట్‌లాల్,టెక్నికల్ అసిస్టెంట్ కృష్ణ,పెంట్ సాబ్,పర్వీన్,రియాజ్,షరీఫ్,దుర్గయ్య,సైదా,స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గుగులోత్ నామను పరామర్శించిన గుడిపుడి నవీన్‌రావు..

ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు



**మరిపెడ,అక్టోబర్06(సూర్యరేఖ)**మరిపెడ మున్సిపాలిటీ 7వ వార్డుకు చెందిన గుగులోత్ నామ ఇటీవల స్టెంట్ వేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్‌రావు మంగళవారం ఆయనను పరామర్శించారు.ఈ సందర్భంగా నామ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.నవీన్‌రావు వెంట మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్,బాలాజీ తదితరులు ఉన్నారు.

## పంటల సంరక్షణకు సమగ్ర యాజమాన్య పద్ధతులు..

వరి,పత్తిలో పురుగుల నివారణకు వ్యవసాయ అధికారి సూచనలు



**బూరుగుపల్లి,అక్టోబర్06(సూర్యరేఖ)** వరి,పత్తి పంటలను ఆశిస్తున్న పురుగులు,తెగుళ్ల నివారణకు రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని భీమారం మండల వ్యవసాయ అధికారి అత్తె సుధాకర్ సూచించారు. బూరుగుపల్లి గ్రామం లో పంటలను పరిశీలించిన ఆయన రైతులకు పలు సూచనలు చేశారు.వరిలో కాండం తొలిచే పురుగు,ఆకుమడత పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50శాతం డబ్ల్యూపీ 2గ్రాములు లీటర్ నీటికి లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 60మి.లీ., టెట్రానిలిప్రోల్ 100 మి.లీ.ఎకరానికి 200లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.వరిలో సుడిదోమ ఉధృతి కూడా గుర్తించినట్లు తెలిపారు.దీని నివారణకు ట్రైఫ్లూమెజోపైరిమ్94.4 గ్రాములు ,డైనోటెఫ్యూరాన్ 100గ్రాములు ,పైమెట్రోజైన్ 50శాతం డబ్ల్యూపీ 120 గ్రాములు లేదా పైమెట్రోజైన్ 45శాతం ం డైనోటెఫ్యూరాన్ 15శాతం డబ్ల్యూజీ 133 గ్రాములు ఎకరానికి వినియోగించాలని సూచించారు. మందు పిచికారీ చేసే ముందు పొలంలోని నీటిని తీసివేసి, తూర్పు--పడమర దిశలో పాయలు ఏర్పాటు చేసి మొక్కల మొదళ్లపై మందు పడేలా ఉదయం లేదా సాయంత్రం వేళల్లో పిచికారీ చేయాలని తెలిపారు.పత్తిలో తెల్లదోమ, పచ్చదోమ,రసం పీల్చే పురుగుల నివారణకు నిటెన్‌పైరామ్ 25శాతం డబ్ల్యూపీ 120 గ్రాములు ఎకరానికి లేదా టోలిఫెన్‌పైరాడ్ 15శాతం ఈసీ 200 మి.లీ.లేదా డైఫెన్థ్యురాన్ 48 శాతం ండైనోటెఫ్యూరాన్ 8శాతం మందును ఎకరానికి 200లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.రైతులు పంటలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పురుగులు, తెగుళ్ల ఉధృతిని గుర్తించిన వెంటనే తగిన నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి కోరారు.

## విద్యుత్ లోడును తగ్గించేందుకు చర్యలు చేపట్టాలి..

అధిక లోడ్ ఉన్న ఫీడర్లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి..

రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి..

విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ గౌతమ్‌రెడ్డి



**మరిపెడ,అక్టోబర్06(సూర్యరేఖ)** పెరిగిన విద్యుత్ లోడును పరిశీలిం చేందుకు విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ గౌతమ్‌రెడ్డి మంగళవారం 220/132/33 కేవీ వడ్డేకోతపల్లి,132/33 కేవీ పెద్దనాగారం సబ్‌స్టేషన్లను పరిశీలించారు.సబ్‌స్టేషన్ల పరిధిలోని విద్యుత్ లోడ్,ఫీడర్ల పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.అధిక లోడ్ ఉన్న 33 కేవీ ఫీడర్లపై భారం తగ్గించేందుకు నూతన 33 కేవీ ఫీడర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు.అలాగే అధిక లోడ్ ఉన్న 11 కేవీ ఫీడర్లపై భారం తగ్గించేందుకు11కేవీ లైన్లపై 600 కేవీఏఆర్ కెపాసిటర్ బ్యాంకులను త్వరితగతిన ఏర్పాటు చేయాలని సూచించారు.దీంతో ఫీడర్లపై లోడ్ తగ్గడంతో పాటు వోల్టేజ్ స్థాయి మెరుగుపడుతుందని తెలిపారు.రైతులకు అవసరమైన మేరకు నాణ్యమైన విద్యుత్ అందించాలని,ఎలాంటి అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎస్ఈ దర్శన్‌కుమార్,తొర్రూరు డీఈ కృష్ణ,మరిపెడ ఏడీఈ శ్రీనివాస్,నెల్లికుదురు ఏడీఈ అశోక్,ట్రాన్స్‌కో ఏఈ,నర్సింహులపేట ఏఈతో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చని మెదక్‌కు జీడిమామిడి బాట





**43కిలోమీటర్ల మేర 30--35వేల జీడిమామిడి మొక్కలు..**

**పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..**

**మొక్క నాటడమే కాదు..సంరక్షణ కూడా బాధ్యతే**

**రైతులకు అదనపు ఆదాయం..**

**ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి**

**మెదక్ జిల్లా,అక్టోబర్06(సూర్యరేఖ)** పచ్చదనం పెంపుతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యమని,భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు.మొక్కలు నాటడం ఒక కార్యక్రమంగా కాకుండా నిరంతర బాధ్యతగా భావించాలని స్పష్టం చేశారు.పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు అదనపు ఆదాయం అందించే ఉద్యాన పంటలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా రామాయంపేట--సిద్దిపేట మధ్య నేషనల్ హైవే-765డీజీ జాతీయ రహదారి వెంట జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన స్వయంగా జీడిమామిడి మొక్కను నాటారు. సుమారు 43కిలోమీటర్ల మేర 30 నుంచి 35 వేల మొక్కలు నాటే లక్ష్యంతో కార్యక్రమాన్ని చేపట్టారు.

**మొక్క నాటడం ఆరంభం..సంరక్షణే అసలు బాధ్యత**

మొక్క నాటడంతోనే బాధ్యత పూర్తయినట్లు భావించకూడదని గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. నాటిన ప్రతి మొక్కను కుటుంబ సభ్యుడిలా భావించి సంరక్షించాలని సూచించారు.మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం,రక్షణ కల్పించడం, వాటి ఎదుగుదలను పర్యవేక్షించడం ద్వారా కార్యక్రమం ఆశించిన లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు.

**పర్యావరణంతో పాటు రైతుకు ప్రయోజనం..**

జీడిమామిడి మొక్కలను ఎంపిక చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులకు దీర్ఘకాలిక ఆదాయ మార్గాన్ని కల్పించే అవకాశం ఉందని గవర్నర్ తెలిపారు.ఉద్యాన పంటలను ప్రోత్సహించడం ద్వారా రైతులకు వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం సమకూరే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ, రైతుల సంక్షేమం రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు.

**రహదారి విస్తరణతో తగ్గిన పచ్చదనం..**

ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మాట్లాడుతూ రామాయంపేట--సిద్దిపేట మధ్య జాతీయ రహదారికి ఇరువైపులా గతంలో పెద్ద సంఖ్యలో చెట్లు ఉండేవని తెలిపారు. జాతీయ రహదారి విస్తరణలో భాగంగా వాటిని తొలగించడంతో పచ్చదనం తగ్గిందన్నారు.

ఈ నేపథ్యంలో రహదారి వెంట జీడిమామిడి మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.సుమారు 43కిలోమీటర్ల మేర 30--35 వేల మొక్కలు నాటే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా రహదారి పరిసరాల్లో పచ్చదనాన్ని పెంచే అవకాశం ఉంటుందని తెలిపారు.

పర్యావరణాన్ని పరిరక్షించకపోతే భవిష్యత్‌లో ప్రకృతి వైపరీత్యాల ప్రభావం మరింత పెరిగే అవకాశం ఉందని రఘునందన్ రావు అన్నారు.

**ప్రజారోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ..**

పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు.క్యాన్సర్,మధుమేహం వంటి వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు.సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకునేలా ప్రజలను చైతన్యపరచాలని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ దిశగా ఎంపీ మాధవనేని రఘునందన్ రావు చేస్తున్న కృషిని గవర్నర్ అభినందించారు.

**మెదక్ జిల్లాకు ప్రాధాన్యం..**

గవర్నర్ పర్యటనలో మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పాల్గొన్నారు.జిల్లాలో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజారోగ్యం,రైతుల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పేర్కొన్నారు.మెదక్ జిల్లాలో పచ్చదనం పెంపునకు ప్రజల భాగస్వామ్యం పెరగాలని,మొక్కలు నాటిన తరువాత వాటి సంరక్షణపై కూడా నిరంతరం దృష్టి పెట్టాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణను ప్రజా ఉద్యమంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని గవర్నర్ పిలుపునిచ్చారు.

**అభివృద్ధితో పాటు పర్యావరణ పరిరక్షణ..**

జాతీయ రహదారి విస్తరణ వంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్న సమయంలో పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. తొలగించిన చెట్ల స్థానంలో తిరిగి పెద్ద ఎత్తున మొక్కలు నాటడం ద్వారా రహదారి పరిసరాల్లో పచ్చదనాన్ని పెంచే ప్రయత్నం జరుగుతోంది. ఒకవైపు రహదారి అభివృద్ధి..మరోవైపు పచ్చదనం పెంపు..ఇంకోవైపు రైతులకు అదనపు ఆదాయ అవకాశం కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది.

**ప్రతి ఇంటి నుంచి ఒక మొక్క.**

పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి కుటుంబం కూడా ఇందులో భాగస్వామి కావాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు స్వచ్ఛందంగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. పాఠశాలలు,రైతులు,యువత,ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేస్తే పచ్చదనం పెంపు కార్యక్రమాలకు మరింత బలం చేకూరుతుందని అన్నారు.నేటి తరం తీసుకునే చిన్న నిర్ణయాలే రేపటి తరాల జీవన ప్రమాణాలను నిర్ణయిస్తాయని పేర్కొన్నారు.

**నేటి మొక్క..రేపటి భవిష్యత్**

ఒక మొక్క కేవలం చెట్టు కాదు..భవిష్యత్ తరాలకు అందించే ప్రకృతి సంపద. మొక్కలు పెరిగితే స్వచ్ఛమైన గాలి,పచ్చని వాతావరణం అందుతుంది. అదే సమయంలో జీడిమామిడి వంటి ఉద్యాన పంటల ద్వారా రైతులకు ఆదాయ అవకాశాలు కూడా ఏర్పడతాయి.అందుకే మొక్క నాటడాన్ని ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని గవర్నర్ సూచించారు.నాటిన ప్రతి మొక్కను బతికించి పెద్ద చెట్టుగా పెంచినప్పుడే కార్యక్రమానికి పూర్తి సార్థకత చేకూరుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.దానకిశోర్,మల్క కొమురయ్య, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు,ఎంపీ మాధవనేని రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు, వ్యవసాయ,ఉద్యానవనశాఖ అధికారులు,రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.43 కిలోమీటర్ల హరిత బాట..30--35 వేల జీడిమామిడి మొక్కల లక్ష్యం..పర్యావరణ పరిరక్షణతో పాటు రైతు సంక్షేమం..ప్రజారోగ్యంపై అవగాహన.మెదక్ జిల్లాలో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా పచ్చదనం పెంపునకు కొత్త దిశ ఏర్పడింది. నాటిన ప్రతి మొక్కను సంరక్షించి పెద్ద చెట్టుగా పెంచడమే ఇప్పుడు ముందున్న అసలు బాధ్యత.

## బోర్ నీటికి పన్ను విధించనున్న రేవంత్ ప్రభుత్వం!

**వాణిజ్య అవసరాలకు భూగర్భజలాల వినియోగంపై చార్జీల వసూలుకు నిబంధనలు**





**నారాయణపేట,అక్టోబర్6(సూర్యరేఖ):**వాణిజ్య అవసరాలకు బోర్‌వెల్ నీటిని వినియోగించే వారికి భూగర్భజలాల వెలికితీతపై చార్జీలు విధించే నిబంధనలు ఇప్పటికే తెలంగాణలో అమల్లో ఉన్నాయని అధికారిక భూగర్భజల శాఖ సమాచారం వెల్లడిస్తోంది.తెలంగాణ రాష్ట్ర భూగర్భజల వెలికితీత నిబంధనలు--2023 ప్రకారం వాణిజ్య,పారిశ్రామిక,సూక్ష్మ-చిన్న-మధ్యతరహా పరిశ్రమలు,మౌలిక వసతులు,గనుల ప్రాజెక్టులకు భూగర్భజలాల వెలికితీత,పునరుద్ధరణ చార్జీలు విధించే అవకాశం ఉంది.అయితే బోర్‌వెల్ నీటిని వినియోగించే ప్రతి వ్యక్తి లేదా ప్రతి ఇంటిపై కొత్తగా నెలవారీ పన్ను విధించనున్నట్లు ప్రస్తుతం అందుబాటులో ఉన్న అధికారిక సమాచారంలో స్పష్టమైన ప్రకటన కనిపించడం లేదు.అధికారిక భూగర్భజల శాఖ వివరాల ప్రకారం వాణిజ్య తదితర కేటగిరీల భూగర్భజల వినియోగదారుల నుంచి వెలికితీత చార్జీల వసూలు కోసం నిబంధనలు అమల్లో ఉన్నాయి.జోగులాంబ గద్వాల జిల్లా అధికారిక భూగర్భజల శాఖ వివరాల్లో కూడా పరిశ్రమలు,వాణిజ్య సంస్థలు,మౌలిక వసతులు,బల్క్ వాటర్ సరఫరా యూనిట్లు,గనుల ప్రాజెక్టులకు భూగర్భజలాల వెలికితీత చార్జీల విధానం ఉన్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో వాణిజ్య అవసరాలకు బోర్ నీటిని వినియోగించే చిన్న వ్యాపారులు,దుకాణాలు,వాణిజ్య సముదాయాలు,ఫ్యాక్టరీలు,ఇతర సంస్థల్లో ఈ చార్జీలపై చర్చ మొదలైంది.బోర్‌వెల్ వినియోగానికి సంబంధించి నిబంధనలు పాటించని సంస్థలపై అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉండటంతో వ్యాపార వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.అయితే బోర్ సీజ్,మోటర్లు లేదా ఇతర పరికరాల జప్తు వంటి చర్యలు ఏ పరిస్థితుల్లో అమలు చేస్తారనే అంశంపై సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు,నిబంధనలను పరిశీలించాల్సి ఉంటుంది.భూగర్భజలాల పరిరక్షణ,అనియంత్రిత నీటి వెలికితీతను నియంత్రించడం లక్ష్యంగా ఈ నిబంధనలు అమలులో ఉన్నట్లు అధికారిక శాఖ వివరాలు సూచిస్తున్నాయి.

## అర్హత గల పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి..

**బండారు రాధిక**



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్06 (సూర్యరేఖ)** తెలంగాణ శాసన మండలి హైదరాబాద్ -రంగారెడ్డి-మహబూబ్ నగర్ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలక అర్హత కలిగిన పట్టభద్రులు ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ నేషనల్ కౌన్సిల్ సభ్యురాలు బండారు రాధిక విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాధిక మాట్లాడుతూ. ..అర్హత కలిగిన పట్టభద్రులు నిర్ణీత డువులో ఫారం-18ద్వారా దరఖాస్తులను మర్పించాలని,ఆన్లైన్ లో కూడా దరఖాస్తు సుకునే అవకాశం ఉందన్నారు.అర్హులైన పట్ట భద్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని నిర్ణీత గడువులో తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

## అమ్మిరెడ్డిపల్లి--కోటకొండ మధ్య ఆగిన బీటీ రోడ్డు పూర్తి చేయాలి

**ప్రజావాణిలో కలెక్టర్‌కు సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము వినతి**



**నారాయణపేట,అక్టోబర్6(సూర్యరేఖ):** నారాయణపేట మండలం అమ్మిరెడ్డిపల్లి నుంచి కోటకొండ వరకు మధ్యలో నిలిచిపోయిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి బి.రాము కోరారు.ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంకకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ అమ్మిరెడ్డిపల్లి--కోటకొండ మార్గంలో రోడ్డు పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో చుట్టుపక్కల ఉన్న సుమారు పది ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.అధ్వానంగా మారిన రహదారిపై ప్రయాణించేందుకు గర్భిణీలు,విద్యార్థులు,రోజువారీ ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారని,వైద్య సేవల కోసం ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితుల్లో కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.రోడ్డు పరిస్థితి కారణంగా ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయని తెలిపారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మిగిలిపోయిన బీటీ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేసి రాకపోకలకు అనుకూలంగా మార్చాలని కలెక్టర్‌ను కోరారు.

**స్పందించిన జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక**

వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ సీహెచ్ ప్రియాంక సమస్యపై స్పందించారు.రోడ్డు ప్రస్తుత పరిస్థితి,పనుల పురోగతి,పనులు ఎందుకు నిలిచిపోయాయనే అంశాలపై పూర్తి వివరాలను తనకు సమర్పించాలని ఆర్‌అండ్‌బీ ఏఈని తన ఛాంబర్‌కు పిలిపించి ఆదేశించినట్లు బి.రాము తెలిపారు.పూర్తి వివరాలను తెలుసుకున్న అనంతరం ప్రజలకు ఇబ్బందులు లేకుండా మిగిలిన రోడ్డు పనులను త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

**ఆర్‌అండ్‌బీ ఏఈ వివరణ**

కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్డు పనుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని ఆర్‌అండ్‌బీ ఏఈ తెలిపినట్లు బి.రాము వెల్లడించారు.మిగిలిన పనులకు సంబంధించిన ఎస్‌డీఎఫ్ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉందని,అది పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రోడ్డు పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్ కూడా సిద్ధంగా ఉన్నారని,ఆర్థిక శాఖకు సంబంధించిన ప్రక్రియ కారణంగా పనులు ఆలస్యమవుతున్నాయని ఏఈ వివరించినట్లు తెలిపారు.

## శాశ్వత పరిష్కారమే కూటమి లక్ష్యం.

**రాజముద్ర తో పట్టాల పంపిణీ.**

**మడకం బాపన్న దొర రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు**

**రంపచోడవరం :** ఊట్ల గ్రామ పంచాయతీ రామాలయం వద్ద రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి గారి సూచనల మేరకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేస్తూ శాశ్వత పరిష్కారమే కూటమి లక్ష్యమని చంద్రన్న ముందుచూపు ఆలోచనలతో రైతులందరూ ఆనంద వ్యక్తం చేయడం చాలా సంతోషధాయకమని కూటమి ప్రభుత్వం ద్వారా సంక్షేమం అభివృద్ధి ముందుకు దూసుకెళ్తుందని ప్రపంచంలో ఆంధ్ర రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో ఉండాలని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు అహర్నిశలు శ్రమిస్తున్నారని ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మడకం బాపన్న దొరగారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కారం సురేష్ బాబు రంపచోడవరం టిడిపి మాజీ మండల అధ్యక్షులు, ముర్రం లక్ష్మి మాజీ సర్పంచ్, సాగర చిన్నాలు దొర బూత్ ఇంచార్జ్, పంచాయతీ కార్యదర్శి,రెవిన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రైతులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## తెలంగాణలో 10 నుంచి సెలవులు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న స్కూల్స్, జూనియర్ కాలేజీలకు విద్యాశాఖ దసరా సెలవుల షెడ్యూల్‌ను విడుదల చేసింది. విజయదశమి పండుగ సీజన్‌ను పురస్కరించుకుని అక్టోబర్ 10వ తేదీ నుంచి స్కూల్స్, కాలేజీలకు సెలవులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, వివిధ యాజమాన్యాల పరిధిలో నడుస్తున్న స్కూళ్లు, కాలేజీలన్నింటికీ దసరా హాలిడేస్ వర్తిస్తాయని అధికారులు స్పష్టం చేశారు.

# కస్తూర్బా పాఠశాలలో మౌలిక వసతులపై కలెక్టర్ పరిశీలన

**దామరగిద్ద,అక్టోబర్6(సూర్యరేఖ):**దామరగిద్ద మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల,కళాశాలను జిల్లా కలెక్టర్ ప్రియాంక మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న అదనపు గదుల భవనాన్ని పరిశీలించిన కలెక్టర్,నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నందున వాటిని త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులను ఫోన్ ద్వారా ఆదేశించారు.పాఠశాల ఆవరణలో ఫర్నిచర్ నిరుపయోగంగా ఉండటాన్ని గమనించిన ఆమె,దీనిపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాత భవనంలో పాఠశాల,కళాశాల తరగతుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పాఠశాల ప్రత్యేక అధికారి స్వాతి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,నూతన భవనంలోని కింది అంతస్తులో నిర్మించిన అదనపు గదులను తరగతుల నిర్వహణకు వినియోగించుకోవాలని సూచించారు.అనంతరం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం తరగతి గదిని సందర్శించిన కలెక్టర్ విద్యార్థినులతో మాట్లాడి వారి విద్యాభ్యాసం,భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకున్నారు.ఉన్నత విద్యలో ఏ కోర్సులు చదవాలనుకుంటున్నారని ప్రశ్నించగా,విద్యార్థినులు న్యాయ విద్యను అభ్యసించాలనే ఆసక్తి ఉందని తెలిపారు.విద్యార్థినులు పట్టుదలతో చదివి కనీసం డిగ్రీ వరకు విద్యను కొనసాగించాలని,ఉన్నత విద్యను అభ్యసించడంతో పాటు భవిష్యత్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.వృత్తి విద్యా తరగతి గదిని కూడా పరిశీలించిన ఆమె విద్యార్థినులతో మాట్లాడి వారి భవిష్యత్ విద్యా ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు.బీఎస్సీ నర్సింగ్ చదవాలనుకుంటున్నామని విద్యార్థినులు చెప్పగా,జిల్లా కేంద్రంలో నర్సింగ్ కళాశాల అందుబాటులోకి రానుందని,విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థినుల వద్దకు వెళ్లిన ఆమె,మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అని పరిశీలించారు.మెస్ కమిటీ సభ్యులతో



మాట్లాడి కూరగాయలు,నిత్యావసర సరుకుల నాణ్యత,భోజన నిర్వహణను క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నారా అని ఆరా తీశారు.అనంతరం స్టోర్ రూమ్‌ను పరిశీలించి నిత్యావసర సరుకుల నిల్వలను తనిఖీ చేయడంతో పాటు మెనూ బోర్డును పరిశీలించారు.పాఠశాలలోని ఆర్వో ప్లాంట్ పనిచేయడం లేదని తెలుసుకున్న కలెక్టర్ వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.అవసరమైతే కొత్త ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులకు సూచించారు.డైనింగ్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్,పక్షులు లోపలికి రాకుండా షెడ్ ఎత్తును పెంచడంతో పాటు అవసరమైన నిర్మాణ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పాఠశాల ప్రత్యేక అధికారిని ఆదేశించారు.విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశుభ్రమైన వాతావరణం,నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తిరుపతయ్య,ఎంపీడీవో సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శాతవాహనలో ఆదాయపు పన్ను రిటర్న్స్, జీఎస్టీ ఫైలింగ్‌పై రెండు రోజుల కార్యశాల

ప్రతి పౌరుడికి ఆదాయపు పన్ను, జీఎస్టీపై అవగాహన అవసరం

ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్

""పన్నులపై అవగాహనతోనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యం- ఆచార్య కృష్ణ చైతన్య"

**కరీంనగర్** కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అకడమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ ? 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా "ఆదాయపు పన్ను రిటర్న్స్ జీఎస్టీ ఫైలింగ్‌పై రెండు రోజుల ప్రాక్టికల్ స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్" కు అధ్యక్షత వహించిన కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి. శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ, తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను వాస్తవ జీవితంలో అన్వయించుకునే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు వివిధ పన్నుల ద్వారా భాగస్వామి అవుతున్నారని తెలిపారు. ఆదాయపు పన్నుతో పాటు వివిధ రకాల ప్రత్యక్ష, పరోక్ష పన్నులపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పన్నులు చెల్లించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా దేశాభివృద్ధికి అందించే సహకారమని పేర్కొన్నారు. ముఖ్యంగా వాణిజ్యశాస్త్ర విద్యార్థులు పన్నుల వ్యవస్థ, పన్ను చట్టాలు, రిటర్నుల దాఖలు వంటి అంశాలపై ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.విశిష్ట అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, వస్తు సేవల పన్ను నిత్యజీవితంలో అంతర్భాగమైందని వివరించారు. ప్రతి కుటుంబం నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయడం ద్వారా జీఎస్టీ వ్యవస్థతో సంబంధం కలిగి




ఉంటుందని తెలిపారు. మనం కొనుగోలు చేసే వస్తువుల ధరల్లో పన్నుల ప్రభావం ఉంటుందని, అందువల్ల సామాన్య ప్రజలు సైతం అవగాహన పెంపొందించుకోవాలని సూచిస్తూ పన్నులపై అవగాహనతో ఆర్థిక క్రమశిక్షణకు, బాధ్యతాయుతమైన వినియోగదారులుగా మారడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ఉస్మానియా వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి ఆచార్య కె. కృష్ణ చైతన్య మాట్లాడుతూ, వాణిజ్యం లేని సమాజాన్ని ఊహించలేమని, మానవ జీవితంలో ప్రతి రోజూ అనేక కార్యకలాపాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వాణిజ్యంతో ముడిపడి ఉంటాయని వివరించారు. వస్తువుల కొనుగోలు, విక్రయాలు, బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులు, పెట్టుబడులు, వ్యాపార లావాదేవీలు వంటి అంశాలు వాణిజ్యశాస్త్ర ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయన్నారు . ప్రస్తుత కాలంలో వాణిజ్యశాస్త్రానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా ఆదాయపు పన్ను, జీఎస్టీ, అకౌంటింగ్, ఆడిటింగ్, టాక్స్ కన్సల్టెన్సీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాల్లో విద్యార్థులకు అనేక ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు సైద్ధాంతిక పరిజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే వృత్తిపరంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు.గౌరవ అతిథిగా పాల్గొన్న చార్టర్డ్ అకౌంటెంట్ సీఏ డి. నిరంజన చారి మాట్లాడుతూ, వ్యక్తులు, వ్యాపార సంస్థలు ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడంలో, జీఎస్టీ నమోదు, రిటర్నుల సమర్పణ, పన్నుల గణన, చట్టపరమైన నిబంధనల అమలులో చార్టర్డ్ అకౌంటెంట్లు కీలక పాత్ర పోషిస్తారని వివరించారు. ఆదాయపు పన్ను రిటర్న్ అంటే ఏమిటి, ఎవరు దాఖలు చేయాలి, ఆదాయ వివరాలు, పాన్ కార్డు, ఫారం-16 తదితర పత్రాల ప్రాముఖ్యత వంటి ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించారు. వర్క్‌షాప్ కన్వీనర్, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి, ఉపకులపతి ఓఎస్డీ డాక్టర్ డి. హరికాంత్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఆదాయపు పన్ను, జీఎస్టీకి సంబంధించిన ప్రాథమిక అంశాలతో పాటు రిటర్నులను స్వయంగా దాఖలు చేసే విధానంపై ఆచరణాత్మక శిక్షణ అందించడమే ఈ రెండు రోజుల వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ కో-కన్వీనర్లు డాక్టర్ కె. తిరుపతి, డాక్టర్ బి. నరేష్, డాక్టర్ బి. పరశురాములు, వాణిజ్యశాస్త్ర విభాగ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, వివిధ కళాశాలల విద్యార్థులు, విశ్వవిద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పంచభూతాల సాక్షిగా ఘనంగా వరుణ యాగం,వరుణ జపము...

**ఈవో రెబ్బా వీరయ్య**

**మద్దికేర:** మద్దికేర మండల పరిధిలోని గల పెరవలి గ్రామంలో వెలసిన శ్రీ భూదేవి శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి ఆలయంలో భారతదేశం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,కర్నూలు జిల్లా,పత్తికొండ నియోజకవర్గం,మద్దికేర మండలం, పెరవలి గ్రామం అంతటా విస్తారంగా వర్షాలు కురవాలని,పాడి పంటలు పండి అంతటా సుభీక్షంగా ఉండాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో పంచభూతాల సాక్షిగా వేద పండితుల మంత్రోచ్ఛారణతో ఘనంగా వరుణ యాగం,వరుణ జపము కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి రెబ్బా వీరయ్య తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు పారా రవికుమార్ సమక్షంలో,అర్చకులు కోమండూరి రంగనాథచార్యులు బృందం వేకువ ఝామున శ్రీ భూదేవి శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి మూలమూర్థులకు పంచాంభృత అభిషేకాదులు నిర్వహించి,నూతన వస్త్రాలు,ఆభరణాలు ధరింపజేసి, విష్ణు సహస్ర నామార్చన, కుంకు మార్చనలు చేసి,గంధపుష్ప ధూపదీప నైవేద్యం సమర్పించి మంగళ హారతి ఇచ్చారన్నారు. అనంతరం శ్రీ భూదేవి శ్రీరాజ్యలక్ష్మి సమేత శ్రీరంగనాథ స్వామి, చక్రత్తాల్వార్ పెరుమాళ్ళ ఉత్సవ మూర్థులను కళ్యాణ మండపంలోకి వెంజేపు చేశారన్నారు.అర్చకులు హోమం వెలిగించి, వరుణ యాగం చేశారు.ఎమ్మెల్యే కేయి శ్యాంకుమార్ ఆలయానికి విచ్చేసి, యాగంలో పాల్గొని,పూర్ణాహుతి సమర్పించారని ఆయన తెలిపారు.పూర్ణాహుతి అనంతరం అర్చకులు నీటి డ్రమ్ములలో మునిగి వరుణ జపము చేశారన్నారు.అనంతరం అర్చకులు మహా మంగళహారతి ఇచ్చారు. వరుణ యాగం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అర్చకులు మధుసూదన ఆచారి,నరసింహ ఆచారి లు తీర్థప్రసాదాలు ఇచ్చి,ఆశీర్వాదం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల గ్రంధాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జడ్పిటిసి వరలక్ష్మి, సాంబశివారెడ్డి,చిట్టెన్న, పురుషోత్తం చౌదరి,మనోహర్ చౌదరి, పత్తికొండ రూరల్ సీఐ పెద్దయ్య నాయుడు,ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు నెట్టికంటయ్య,వెంకటగిరి, లక్ష్మీదేవి,మహాలక్ష్మి,ఈశ్వరమ్మ, శ్రీనివాసులు,నాగప్ప,గోపాల్, గ్రామానికి చెందిన భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మధుబన్ కాలనీలో దుర్గమ్మకు ఘనంగా కర్ర పూజ..

అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు ఏర్పాట్లు..

ఉత్సవాల కోసం వేదికల ముస్తాబు..

మధుబన్ కాలనీలో కర్రపూజ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,అక్టోబర్05(సూర్యరేఖ)**దసరా పండుగ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మధుబన్ కాలనీలో శ్రీవిజయ కనకదుర్గా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో మంగళవారం ఘనంగా కర్ర (దండు)పూజ నిర్వహించారు. కర్ర పూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దుర్గామాత అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనకు ముందు ఆనవాయితీగా నిర్వహించే కర్ర పూజలను వైభవంగా చేపట్టారు.కర్ర దండుకు పసుపు కుంకుమలు పూసి... పూలదండలు మామిడి తోరణాలు ఏర్పాటుచేసి... నూతన వస్త్రములు నవధాన్యాలను పోసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గం అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్ధించినట్లు తెలిపారు.నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు,భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## ఖరీఫ్ ఎరువుల పంపిణీ విజయవంతం, పకడ్బందీగా ఎరువుల సరఫరా

గత ఖరీఫ్ తో పోల్చుకుంటే 35 వేల టన్నుల వాడకం తక్కువఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల పంపిణీ విజయవంతంగా జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా ముందస్తుగానే ఎరువులను పొజిషన్ చేయడం, షిప్‌మెంట్లను వేగంగా రాష్ట్రానికి తీసుకురావడం, ఫెర్టిలైజర్ యాప్ ద్వారా పంపిణీని పర్యవేక్షించడం వంటి చర్యలతో ఎరువుల పంపిణీని సక్రమంగా నిర్వహించామని మంత్రి పేర్కొన్నారు.ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందుగానే ఎరువుల లభ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా ముందస్తుగానే స్టాక్స్‌ను పొజిషన్ చేయడంతో పాటు, దిగుమతి చేసుకునే ఎరువుల విషయంలో షిప్‌యార్డుల వద్ద ప్రత్యేక అధికారులను నియమించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేశామని చెప్పారు. షిప్‌మెంట్లు ఆలస్యం కాకుండా సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ, షిప్‌యార్డుల నుంచి రాష్ట్రానికి ఎరువులు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.?ఫెర్టిలైజర్ యాప్‌తో పంపిణీలో పారదర్శకత...కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫెర్టిలైజర్ యాప్‌ను తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసి, ఎరువుల పంపిణీ ప్రక్రియను డిజిటల్ విధానంలోకి తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. ఈ విధానం ద్వారా ఎక్కడ ఎంత ఎరువుల నిల్వ ఉంది.. ఎంత పరిమాణంలో బుకింగ్ జరిగింది.. ఎంత మేరకు రైతులు ఎరువులను కొనుగోలు చేశారు అనే వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించే అవకాశం ఏర్పడిందన్నారు.అంతకుముందే రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యూరియా యాప్‌ను సమర్థవంతంగా అమలు చేసి, ఎరువుల అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌కు అడ్డుకట్ట వేయడంలో విజయం సాధించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో యూరియా పంపిణీని పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడిందన్నారు. రాష్ట్రంలో అమలు చేసిన యూరియా యాప్ విజయవంతమైన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం ఈ విధానాన్ని మరింత విస్తృత స్థాయిలో అమలు చేసేందుకు జాతీయ ఫెర్టిలైజర్ యాప్‌ను ఈ ఏడాది అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు.

## 6భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ ఎన్. శ్వేతా,

**వరంగల్ :** వరంగల్ నగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈ నెల 11 వ తేదీ నుండి ప్రారంభం కానున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముందస్తు భద్రతా ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ తరపున చేపడుతున్న చర్యలను సిపి గారు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలు, క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు మరియు భద్రతా విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, హన్మకొండ ఏసీపీ నర్సింహారావు, ట్రాఫిక్ ఏసీపీ టి.సత్యనారాయణ, మట్టెవాడ, ఇంతేజర్ గంజ్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్లు, ఆలయ పాలక మండలి, అర్చకులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలి:

**ఎస్పీ అశోక్ కుమార్**

సైబర్ నేరాల దర్యాప్తు , కేసుల పురోగతి పై ఎస్పీ సమీక్షా సమావేశం.....

**జగిత్యాల** సైబర్ నేరాలపై అందే ప్రతి ఫిర్యాదుకు తక్షణమే స్పందించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సైబర్ నేరాల దర్యాప్తు, కేసుల పురోగతిపై పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న సైబర్ క్రైమ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నిందితుల గుర్తింపు, అరెస్టులు, బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై ఎస్పీ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713